http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 9 జూలై 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## విద్యార్థుల కష్టానికి విలువే లేదు



- యూజీసీ-నెట్ అక్రమాలపై కేంద్రంపై రాహుల్ ధ్వజం
- యూజీసీ- నెట్ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు
- లక్షలాది మంది విద్యార్థుల కష్టానికి ఫలితం లేకుండా పోతోందంటూ మండిపడ్డ రాహుల్
- రామాలయం ట్రస్ట్ సభ్యుల ఎంపికలో జరిగిన తప్పునకు మోదీ క్షమాపణ చెప్పాలన్న కాంగ్రెస్??

## తప్పులు సవరించుకున్న ఎన్‌సీఈఆర్‌టీ

- వివాదాస్పద భాగాల తొలగింపు
- దేశ విభజనపై కాంగ్రెస్ వైఖరి వక్రీకరణ?
- వివక్షకు కారణాల్లో ఆర్థిక వెనుకబాటూ జోడింపు!
- కొత్త పుస్తకంలో సంపూర్ణ స్వరాజ్యం డిమాండ్‌కు మరిన్ని వివరాలు జోడింపు

NCERT
National Council Of Educational Research And Training

### నాకు మంత్రి పదవి ఇవ్వండి

## నీళ్లు ఎలా రావో చూస్తా



- రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్
- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్
- గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం నీళ్లను వదులుతున్నారని ఆరోపణ
- ప్రభుత్వం తుమ్మిడిహట్టిలో తట్టెడు మట్టి ఎందుకు తీయలేదని ప్రశ్న

హైదరాబాద్

గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీళ్లను వదులుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. కాళేశ్వరంలో నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకు వస్తుందన్నారు. ఇలాంటి వారిని ఉరితీసినా తప్పులేద్నారు. నీళ్లు ఉండి కూడా వరంగల్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. - మిగతా3లో



### ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా దేశ సాంస్కృతిక వారసత్వపు ఛాయలే

- ప్రధాని నరేంద్ర మోదీ
- వెయ్యేళ్ల పురాతన ప్రంబనన్ ఆలయానికి మోదీ
- త్రిమూర్తుల గుడిలో పూజలు- అద్భుతమంటూ కితాబు
- ఇండోనేసియాలో బిజీ బిజీగా గడుపుతున్న నరేంద్ర మోదీ
- 1000 ఏళ్ల చరిత్ర ఉన్న ప్రంబనన్ ఆలయ సందర్శన

# ఇప్పటివరకు పెండింగ్‌లోనే

### తెలంగాణపై ప్రేమ ఉంటే గోదావరి బెల్ట్ కోల్‌బ్లాక్‌లు సింగరేణికి కేటాయించాలి



- గిరిజన ప్రాంతాల్లోని బొగ్గును ప్రభుత్వ సంస్థలు తప్ప మరొకరు చేయకూడదు
- తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయించిన కేంద్రం
- అనుమతి ఇవ్వడం సంతోషకరమని వెల్లడించిన ఉపముఖ్యమంత్రి
- గోదావరి బెల్ట్ కోల్ బ్లాక్‌లను వేలం లేకుండా సింగరేణికి ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్

సింగరేణికి తాడిచర్ల-2 కేటాయింపు సంతోషకరమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వాస్తవాలను మరుగునపరిచి తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. 2013లో సింగరేణికి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసిందని గుర్తు చేశారు. యూపీఏ హయాంలోనే తాడిచర్ల-2ను సింగరేణికి కేంద్రం కేటాయించిందని వెల్లడించారు. తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో భట్టి విక్రమార్క ఈ విధంగా వ్యాఖ్యానించారు. గిరిజన ప్రాంతాల్లోని బొగ్గును ప్రభుత్వ సంస్థలు తప్ప మరొకరు చేయకూడదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అవసరాల దృష్ట్యా కేంద్రానికి లేఖ రాస్తే కేంద్రం కేటాయించిందని చెప్పుకొచ్చారు. గతంలోనే కేటాయిస్తే 2013 నుంచి ఇప్పటివరకు పెండింగ్?లో పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బ్లాక్ కేటాయింపు జరిగిందని అయితే మైనింగ్ లీజు - మిగతా3లో

### సాదాబైనామా పరిష్కారాలు

# షురూ



- ఆమోదం కంటే తిరస్కరణలే అధికం
- అర్హులను గుర్తిస్తున్న అధికారులు
- ఆర్వోఆర్-2025 భూ భారతి చట్టం ఆధారంగా క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన
- ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల నోటీసులు జారీ

హైదరాబాద్

రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా భూముల సమస్యల పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసిన సంగతి తెలిసిందే. తెల్ల కాగితాలపై రాసుకున్న భూ కొనుగోళ్ల ఒప్పందాల క్రమబద్ధీకరణ ప్రక్రియలో పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఆర్వోఆర్-2025 భూ భారతి చట్టం ఆధారంగా దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. కానీ చాలా చోట్ల భూములు ఒకరి నుంచి మరొకరికి చేతులు మారడం, ప్రభుత్వ భూములు కొనుగోలు చేయడంతో తిరస్కరణకు గురవుతున్నాయి. అర్హులను గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నారు. తహసీల్దార్? పర్యవేక్షణలో జాబితా సిద్ధం చేసి ఆర్డీవోలకు నివేదిస్తున్నారు. రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు చెల్లిస్తే హక్కులు కల్పించనున్నారు. అమ్మిన రైతు పేరు రికార్డుల్లో లేకపోవడం, ఒకరి నుంచి - మిగతా3లో



## మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్ రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

- పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు ఫ్రీజ్
- కేర్‌వెల్ ఏవియేషన్ గ్రూప్‌తో లావాదేవీలపై దర్యాప్తు
- పార్టీ నిధులతో విమానం, హెలికాప్టర్ కొని లీజుకు తీసుకున్నట్లు ఆరోపణలు

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం




- రైతు గోస ఉద్యమం తరువాతనే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలును వేగవంతం చేసింది
- ధాన్యం కొనుగోలు విషయంలో ,మిల్లింగ్ విషయంలో పక్కా వ్యవస్థతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలి
- ఖరీఫ్ 2024-25 36 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలుకు అంగీకరిస్తే ఈరోజు వరకు 13-14 శాతం బియ్యం పంపలేదు



## ఇథనాల్‌తో నాకు రూపాయి లాభం లేదు

- ఇథనాల్‌తో తనకు లాభం లేదన్న గడ్కరీ
- ఇథనాల్ ఉత్పత్తిలో తమ కంపెనీ వాటా కేవలం 0.07 శాతమేనని వెల్లడి
- ఆరోపణలను పూర్తిగా ఖండించిన కేంద్ర మంత్రి
- వాహనాలు దెబ్బతిన్నాయని ఆధారాలు చూపాలని సవాల్
- ఫిర్యాదులు వస్తే విచారణ చేస్తామని హామీ

# విద్యార్థుల కష్టానికి విలువే లేదు



కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యూజీసీ- నెట్ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడ్డ దానికి ఫలితం లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కేంద్రం కళ్లు మూసుకుని హాయిగా నిద్రపోతోందని మండిపడ్డారు. 2026 జూన్?లో ఎన్?టీఏ నిర్వహించిన యూజీసీ- నెట్? పరీక్షపై హరియాణాలోని రోహ్‌తక్‌లో విద్యార్థి నాయకులు తీవ్రమైన ఆరోపణలు చేశారని పేర్కొన్న ఒక మీడియా నివేదిక స్క్రీన్‌షాట్‌ను ఆయన పంచుకున్నారు.

గత వారం జరిగిన యూజీసీ- నెట్ పరీక్షకు సంబంధించి వెలుగులోకి వచ్చిన తీవ్రమైన ఆరోపణలు పూర్తిగా విచారం కలిగిస్తున్నాయని రాహుల్? ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీక్ అయిన కొద్ది వారాలకే, యూజీసీ- నెట్? పరీక్షకు ముందు 100 పేజీల పీడీఎఫ్? కాపీ ఒకటి పంపిణీ జరిగినట్లు, అందులో దాదాపు 90 ప్రశ్నలు అసలైన ప్రశ్నాపత్రంతో సరిపోలుతున్నాయని కథనాలు వచ్చినట్లు ఆరోపించారు. కేవలం ఎన్?టీఏ వద్ద మాత్రమే అందుబాటులో ఉండే ఈ పీడీఎఫ్? ప్రశ్నాపత్రం బయటకు రావడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

"రాజస్థాన్, ఢిల్లీ, హరియాణా, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఈ ప్రశ్నాపత్రం రూ. 2.25లక్షలకు విక్రయించారు. అలాగే, సీఎస్?ఐఆర్?- నెట్?, హెచ్?టీఈటీ, ఏడీఏ వంటి రానున్న పరీక్షలకు కూడా ప్రశ్నాపత్రాలు అందుబాటులో ఉన్నట్లు ఆ ముఠా? పేర్కొంది. నీట్?, నెట్? పరీక్షల్లో వరుసగా కుంభకోణాలు జరుగుతున్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ విషయంపై, మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి జవాబుదారీతనాన్ని లేదా తక్షణ చర్యను ఆశించడం వ్యర్థమని దేశం మొత్తానికి తెలుసు."

పరీక్షల అవకతవకల్లో మార్పు రావాలంటే కలిసికట్టుగా గొంతుకను వినిపించడమే ఏకైక మార్గమని రాహుల్? స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా వినిపించే విద్యార్థుల గర్జన, దేశంలో విద్యా విప్లవాన్ని తీసుకువస్తుందని ఆయన నొక్కి చెప్పారు. కాగా, ఈ ఆరోపణలపై ఎన్?టీఏ నుంచి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు.

**ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలి : జైరాం రమేశ్**

ఇదిలా ఉండగా, అయోధ్యలోని రామమందిర విరాళాల చోరీ విషయంలో ఆలయ ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌ను వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ బుధవారం డిమాండ్ చేసింది. అలాగే, ట్రస్ట్ సభ్యుల ఎంపికలో జరిగిన తప్పునకు గాను ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరింది. రామమందిర నిర్మాణ ఘనతను తమ ఖాతాలో వేసుకోవడంలో ముందున్న ప్రధాని, విరాళాల చోరీ బాధ్యతను స్వీకరించడానికి ఎందుకు వెనుకాడుతున్నారని కాంగ్రెస్ సీనియర్? నేత జైరాం రమేశ్? ప్రశ్నించారు. "ట్రస్ట్‌ను రద్దు చేసి, కొత్త ట్రస్ట్‌ను ఏర్పాటు చేయండి. అసలైన దోషులను అరెస్టు చేయండి. ఈ కేసును సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపండి. మోదీ మౌనాన్ని వీడండి" అంటూ రమేష్ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

మరోవైపు, విరాళాల నిధులను ప్రజలకు అందుబాటులో ఉంచడంలో ట్రస్ట్ విఫలమైందని కాంగ్రెస్? పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ శక్తిసిన్హ్ గోహిల్ ఆరోపించారు. ఈ వ్యవహారం బయటపడకముందు రామాలయ రోజువారీ వసూళ్లు రూ.16 నుంచి 18 లక్షలుగా ఉండేదని, అయితే ఈ అవినీతి వ్యవహారం వెలుగులోకి వచ్చాక, రోజువారీ వసూళ్లు ఒక్కసారిగా రూ.24 నుంచి 26 లక్షలకు పెరిగాయని ఆయన ఆరోపించారు. దీనిని బట్టి చూస్తే అంతకుముందు రోజుకు దాదాపు రూ.10 లక్షల చొప్పున విరాళాల డబ్బు పక్కదారి పట్టిందనే అనుమానాలు రేకెత్తుతున్నాయని ఆయన తెలిపారు. రామమందిరం కోట్లాది మంది ప్రజల విశ్వాసానికి కేంద్రబిందువు అని, దానికి సంబంధించిన ఏవైనా ఆర్థిక అక్రమాలను సహించేది లేదని గోహిల్? నొక్కి చెప్పారు.

# తప్పులు సవరించుకున్న ఎన్‌సీఈఆర్‌టీ




**న్యూఢిల్లీ:** న్యాయవ్యవస్థపై ఆరోపణలతో వివాదాలకెక్కిన జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) ఎట్టకేలకు తన తప్పులను దిద్దుకుంది. తాజాగా విడు దల చేసిన ఎనిమిదవ తరగతి సామాజిక శాస్త్ర పాఠ్యపుస్తకంలో వివాదాస్పద భాగాలను తొలగించింది. కాకపోతే కొత్త పుస్తకంలోనూ కొన్ని సవరణలు చేసింది. దేశ విభజన విషయంలో కాంగ్రెస్ వైఖరిని వక్రీకరించింది. వీర్ సావర్కర్ స్వరాజ్ కోసం డిమాండ్ చేశాడన్న విషయాన్ని జోడించింది. జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్, నాజీ సిద్ధాంతాల ప్రస్తావనను తొలగించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎన్‌సీఈఆర్‌టీ "ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్'పేరుతో విడుదల చేసిన పాఠ్యపుస్తకంపై పెద్ద ఎత్తున దుమారం రేగిన విషయం తెలిసిందే. ఇందులోని ఒక అధ్యాయనంలో న్యాయవ్యవస్థలో అవినీతి, పెండింగ్ కేసుల ప్రస్తావనలు ఉండటం వివాదాస్పదమైంది. సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని పుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. ఏ రకంగానూ ఈ వివాదాస్పద పుస్తకం మళ్లీ ముద్రించకుండా ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై ఎన్‌సీఈఆర్‌టీ కూడా సుప్రీంకోర్టును క్షమాపణలు కోరింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలోనే ఆ పాఠ్యపుస్తకాన్ని సమీక్షించింది. సవరణలతో కూడిన పుస్తకం ఇటీవలే అందుబాటులోకి వచ్చింది.

**చేసిన మార్పులేమిటి?**

స్వాతంత్రోద్యమం, దేశ విభజనకు సంబంధించి ఈ పుస్తకంలో 'ఇండియాస్ లాంగ్‌రోడ్ టు ఇండిపెండెన్స్'పేరుతో ఒక అధ్యాయం ఉంది. అందులో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కూడా దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించినట్లుగా రాశారు. అలాగే స్వాతంత్ర్యం సంపాదించేందుకు దేశ విభజన ఒక్కటే మార్గమన్న విధానాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంచుకోవడం చర్చనీయాంశమని కూడా ఉంది. విభజన సమయంలో భారత ఉపఖండంలో మతహింసలు చెలరేగగా కాంగ్రెస్ అసహాయ స్థితిలో ఉండిపోయిందన్న వ్యాఖ్యను తొలగించారు. హిందూ, ముస్లిం నేతల మధ్య ఉన్న అభిప్రాయభేదాలను తమకు అనుకూలంగా మార్చుకున్న బ్రిటిష్ పాలకులు దేశాన్ని విభజించాలని నిర్ణయించారని, మహాత్మగాంధీ సహా కాంగ్రెస్ నేతలు కూడా విభజనను వ్యతిరేకించారని, కానీ చివరకు ముందుకెళ్లేందుకు అదొక్కటే మార్గమని అంగీకరించారన్న విషయాలను కూడా కొత్త పుస్తకంలో చేర్చలేదు. కొత్త పుస్తకంలో సంపూర్ణ స్వరాజ్యం డిమాండ్‌కు మరిన్ని వివరాలు జోడిస్తూ... 1925లో వీర్ సావర్కర్ కూడా స్వరాజ్ కోసం డిమాండ్ చేసినట్టుగా రాశారు. ఫిబ్రవరిలో ప్రచురితమైన పుస్తకంలో స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాయుధ దళాన్ని అభివృద్ధి చేసేందుకు హిట్లర్ సాయం కోరినట్టు ఉంది. అలాగే హిట్లర్ నాజీ భావజాలం, విస్తరణవాదం ఫలితంగానే రెండో ప్రపంచయుద్ధం జరిగిందన్న వివరమూ కొత్త పుస్తకంలో లేకుండా చేశారు. సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ వ్యతిరేక శక్తుల సాయం కోరాడని మాత్రమే ఉంచారు. న్యాయవ్యవస్థకు సంబంధించిన 'ద రోల్ ఆఫ్ జ్యుడిషరీ ఇన్ సొసైటీ'లో వివాదాస్పద అంశాలను తొలగించిన ఎన్‌సీఈఆర్‌టీ ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, ట్రైబ్యునల్స్, ప్రత్యామ్నాయ విభేద పరిష్కార పద్ధతుల సమాచారం జోడించింది.

సమాజంలో వివక్షకు కులం, మతం, జాతి, లింగం, వైకల్యం, లైంగికతవి కారణమవుతున్నాయని ఫిబ్రవరిలో ప్రచురితమైన పుస్తకంలో ఉండగా కొత్తదాంట్లో "ఆర్థిక నేపథ్యం"అనే అంశాన్ని చేర్చారు. 'సిటిజన్‌షిప్: రైట్స్ అండ్ డ్యూటీస్'అన్న అధ్యాయంలో వివక్ష అనేది అనైతికమైంది మాత్రమే కాకుండా చట్టపరంగానూ నిషేధించిందని స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబడ్డ కుటుంబాల నుంచి వచ్చిన వారు కూడా వివక్ష ఎదుర్కొనే అవకాశం ఉందని చెప్పారు. ఇటీవల యూజీసీ 2026 సమానత నియమావళి పై జరిగిన చర్చలో ఆర్థిక వెనుకబడిన స్థితి స్పష్టంగా రక్షిత వర్గంగా పేర్కొనలేదన్న విమర్శల మధ్య ఈ మార్పునకు ప్రాధాన్యమేర్పడింది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రస్తావన పాఠ్యపుస్తకంలో, ఈ పుస్తకం సుప్రీం కోర్టు రిట్ పిటిషన్ (సివిల్) నెం: 1/2026 ద్వారా ఇచ్చిన ఆదేశాల మేరకు మళ్లీ ప్రచురించామని ఎన్‌సీఈఆర్‌టీ స్పష్టం చేసింది. కొత్త పుస్తకం తయారీలో పాల్గొన్న రచయితల సంఖ్య 51 నుంచి 48కి తగ్గింది.

# మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్: రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఆ పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. ఈ ఖాతాల్లో సుమారు రూ.440.42 కోట్ల నిధులు ఉన్నట్లు బుధవారం అధికారులు వెల్లడించారు. ఏవియేషన్ రంగానికి చెందిన 'కేర్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్'కు సంబంధించి జరుగుతున్న అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై ఈడీ సుదీర్ఘ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్, కోల్‌కతా పరిసర ప్రాంతాల్లోని ఐదు చోట్లో సోదాలు నిర్వహించిన అనంతరం ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈడీ ప్రాథమిక దర్యాప్తు వివరాలు ప్రకారం, ఏప్రిల్ 2023 నుంచి జూన్ 2026 మధ్య కాలంలో టీఎంసీకి చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాల నుంచి సుమారు రూ.160 కోట్లను కేర్‌వెల్ ఏవియేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలకు బదిలీ చేశారు. ఆ తర్వాత రూ.82.96 కోట్లను మరో కంపెనీకి మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నిధులతో రూ.112 కోట్ల వ్యయంతో ఒక ఎంబ్రేయర్ లీగసీ 600 విమానం, ఒక అగస్టా 109 ఎస్‌పీ హెలికాప్టర్‌ను కొనుగోలు చేసినట్లు తేలింది. వీటిని తిరిగి అధిక ధరకు టీఎంసీకే లీజుకు ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ లావాదేవీల తీరు అత్యంత అనుమానాస్పదంగా ఉందని, అసలు లబ్ధిదారులను గుర్తించకుండా నిధుల మళ్లింపును దాచిపెట్టేందుకే ఈ వ్యూహాన్ని అనుసరించినట్లు అధికారులు భావిస్తున్నారు. హెలికాప్టర్ కొనుగోలుకు విదేశీ నిధులు ఏమైనా వినియోగించారా అనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. ఇటీవల ఎన్నికల్లో ఎదురైన పరాజయాలతో అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న టీఎంసీకి, ఈ తాజా పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది. ఈ నిధుల మూలాలపై ఆ పార్టీకి చెందిన రెబల్ ఎమ్మెల్యేలు గతంలోనే పశ్చిమ బెంగాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.



## ఇథనాల్‌తో నాకు రూపాయి లాభం లేదు..

ఇథనాల్ ఇంధన విధానంపై వస్తున్న విమర్శలను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తిప్పికొట్టారు. ఈ విధానం వల్ల తనకు ఎలాంటి వ్యక్తిగత లాభం లేదని స్పష్టం చేశారు. ఇథనాల్ కారణంగా వాహనాలు దెబ్బతింటున్నాయనే ఆరోపణలకు ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు. 'ఇండియా టుడే'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. తమ కుటుంబానికి చెందిన చక్కెర పరిశ్రమ ఇథనాల్ విధానం కంటే ముందే ఉందన్నారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న ఇథనాల్‌లో తన వాటా కేవలం 0.07 శాతం మాత్రమేనని చెప్పారు. ఇంత చిన్న వాటాతో తనకు ఆర్థికంగా పెద్ద ప్రయోజనం చేకూరే అవకాశం లేదన్నారు. ఇథనాల్ విధానాన్ని తన ప్రయోజనాల కోసం రూపొందించారనే ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని గడ్కరీ అన్నారు. దేశ ఇథనాల్ విధానాన్ని ఒక్క వ్యక్తి నిర్ణయించలేదని చెప్పారు. ప్రస్తుతం దేశంలో సుమారు 550 యూనిట్ల ద్వారా ఏడాదికి దాదాపు 1,500 కోట్ల లీటర్ల ఇథనాల్ ఉత్పత్తి జరుగుతోందని వివరించారు. ఇథనాల్ మిశ్రమ విధానాన్ని తాను ఒక్కడే రూపొందించలేదని గడ్కరీ స్పష్టం చేశారు. పెట్రోలియం శాఖ, కేంద్ర మంత్రివర్గం, శాస్త్రీయ పరిశోధనల ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తాను ఇథనాల్ గురించే కాకుండా ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగాన్ని ఎప్పటి నుంచో ప్రోత్సహిస్తున్నానన్నారు. దీని వల్ల ముడి చమురు దిగుమతులు తగ్గడమే కాక రైతులకు కూడా ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. ఇథనాల్ మిశ్రమ ఇంధనం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయని ఆరోపిస్తున్న వారిని గడ్కరీ ప్రశ్నించారు. నిజంగా అలాంటి ఘటన జరిగితే డీలర్‌తో పాటు తన శాఖకు కూడా ఫిర్యాదు చేయాలని సూచించారు. విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇథనాల్ వల్ల వాహనం దెబ్బతిన్న ఇద్దరు వ్యక్తుల పేర్లు చెప్పగలరా అని కూడా ప్రశ్నించారు. మారుతీ సుజుకీ, టయోటా, టాటా మోటార్స్, మహీంద్రా వంటి సంస్థల నుంచి ఇథనాల్ కారణంగా వాహనాలు దెబ్బతిన్నట్లు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని గడ్కరీ చెప్పారు. ఇటీవల టయోటా వాహనానికి సంబంధించిన ఘటనలో కూడా నీరు కలవడమే సమస్యకు కారణమని విచారణలో తేలిందన్నారు. కొత్త ఇంధన విధానానికి అనుమతి ఇచ్చే ముందు వాహనాలపై ఏళ్ల తరబడి పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. తనపై బురదజల్లేందుకు, ఇథనాల్ విధానాన్ని అప్రతిష్ఠపాలు చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని గడ్కరీ ఆరోపించారు. అమెరికా, బ్రెజిల్, జపాన్, జర్మనీ, థాయ్‌లాండ్, స్వీడన్ వంటి దేశాల్లో కూడా ఇథనాల్ వినియోగం కొనసాగుతోందని చెప్పారు. భారత్ అనుసరిస్తున్న విధానం కొత్త ప్రయోగం కాదని, ప్రపంచవ్యాప్తంగా అమల్లో ఉన్న విధానమేనని స్పష్టం చేశారు.

## ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా దేశ సాంస్కృతిక వారసత్వపు ఛాయలే



భారత ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో కలిసి దాదాపు 1,000 సంవత్సరాల పురాతన చారిత్రక ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించారు. త్రిమూర్తులైన శివుడు, విష్ణువు, బ్రహ్మలు కొలువైన ఈ గుడిలో మోదీ పూజలు చేశారు. అనంతరం ఇరు దేశాధినేతలు కలిసి ప్రంబనన్ ఆలయ పునరుద్ధరణ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రంబనన్ హిందూ దేవాలయాల సముదాయానికి సంబంధించిన అద్భుతమైన వైమానిక దృశ్యాలను (ఏరియల్ వ్యూ) 'ఎక్స్'లో షేర్ చేశారు మోదీ. ఈ యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడానికి 'అద్భుతమైన ప్రంబనన్ ఆలయం!' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ప్రధాని మోదీ ప్రంబనన్ ఆలయ సందర్శన ఈ విశాలమైన గుడి ప్రాంగణంలో భారత్ సాయంతో చేపట్టే పరిరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి మార్గం సుగమం చేసింది. ఇది యాక్ట్ ఈస్ట్ పాలసీ కింద భారత సాంస్కృతిక దౌత్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. ఇదే ప్రాజెక్ట్‌పై ప్రధాని మోదీ, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రభోవోల మంగళవారం విస్తృత ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ పరిరక్షణ ప్రాజెక్ట్ కోసం ఇద్దరు నాయకులు లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్‌ఓఐ) పరస్పరం మార్చుకున్నారు. యోగ్యకార్తాలోని ప్రంబనన్ ఆలయ పునరుద్ధరణ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా అక్కడ భారతదేశ సాంస్కృతిక వారసత్వపు ఛాయలు కనిపిస్తాయని పేర్కొన్నారు. ఆగ్నేయాసియాలో భారత వారసత్వానికి ప్రంబనన్ ఆలయం రెండో అతిపెద్ద గుర్తింపని తెలిపారు. ఈ ఆలయంలో శివుడు, దుర్గాదేవి, గణేషుడి విగ్రహాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ గుడిలో శతాబ్దాలుగా పూజలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈరోజు తాను కూడా ప్రంబనన్ ఆలయాన్ని దర్శించుకున్నానని చెప్పారు. అక్కడ పూజలు చేసే అవకాశం తనకు లభించిందన్నారు. గుడి పునరుద్ధరణ పనులు పూర్తైన తర్వాత తాను మళ్లీ ఈ గుడి వస్తానని వాగ్దానం చేశారు.

"నేను ఇండోనేసియా వచ్చి ఇది మూడో రోజు. అయినా ఇక్కడి సంభాషణల్లో, గాలిలో సాంస్కృతిక పరిమళం అలముకుంది. భారతదేశంలో మనం ప్రతి క్షణం అనుభవించే పరిమళం ఇది. ఈ సాంస్కృతిక వారసత్వ పరిమళం ఇరుదేశాల ప్రజలను ఒకరికొకర్ని అనుసంధానిస్తుంది. ఈ వారసత్వాన్ని పరిరక్షించిన ఇండోనేసియా ప్రజలకు, నాయకులకు ధన్యవాదాలు. ప్రంబనన్ గుడిలో పరమశివునితో అనుసంధానమయ్యే అవకాశం నాకు లభించడం నా అదృష్టం. హాట్కేశ్వర్ మహాదేవ్ ఆలయం ఉన్న వాద్‌నగర్‌లో నేను జన్మించాను. సోమనాథ్ జ్యోతిర్లింగం ప్రపంచంలోనే మొదటి జ్యోతిర్లింగం. అది గుజరాత్‌లో ఉంది. నేను ఎంపీగా గెలుపొందిన నియోజకవర్గం వారణాసిలో కాశీ విశ్వనాథుడి ఆలయం ఉంది. ఆయన ఆశీస్సులు నాకు నిరంతరం లభిస్తున్నాయి. ప్రంబనన్ ఆలయ పునురుద్ధరణ పనులను ప్రారంభించే అవకాశం నాకు లభించింది. దీనిని నేను గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను." అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

గుడి చరిత్ర ఏంటంటే?

జావా ద్వీపంలో ఉన్న ప్రంబనన్ ఆలయాన్ని 9వ శతాబ్దంలో నిర్మించారు. ఇది ఇండోనేసియాలో అతిపెద్ద హిందూ గుడి. కంబోడియాలో ఉన్న అంగ్‌కోర్‌వాట్ తర్వాత ఆగ్నేయాసియాలో ఇదే పెద్ద దేవాలయం. దాదాపు 40 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ గుడి ప్రాంగణంలో మొదట సుమారు 240 ఆలయాలు ఉండేవి. ఈ గుడి నిర్మాణాన్ని హిందూ మాతారామ్ రాజవంశానికి చెందిన రాజు రాకై పికాతన్ ప్రారంభించగా, ఆయన వారసుడు లోకపాల పూర్తి చేశారు. ఇక్కడి శివ, విష్ణు, బ్రహ్మ ఆలయాలలో 47 మీటర్ల ఎత్తున్న ప్రధాన శివాలయం అత్యంత ప్రముఖమైనది. ఈ ఆలయ గోడలపై చెక్కిన రామాయణ గాథ శిల్పాలు భారత్-ఇండోనేసియాల ప్రాచీన నాగరికత బంధానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. ఈ గుడిని యూనెస్కో 1991లో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది.

**పర్యటనలో కీలక ఘట్టాలతో వీడియో**

మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ తన ఇండోనేసియా పర్యటనలో ముఖ్యాంశాలను ప్రదరిస్తూ ఓ వీడియోను పంచుకున్నారు. ఇండోనేసియాలో తనకు లభించిన ఘన స్వాగతం, ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, ప్రవాస భారతీయులతో తాను జరిపిన సమావేశాలలోని కీలక ఘట్టాలను ఆ వీడియోలో పొందుపర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించిన ఇండోనేసియా పిల్లలు భారత్, ఇండోనేసియా జెండాలను ఊపుతూ 'స్వాగతం మోదీజీ', 'ఐ లవ్ యూ మోదీజీ' అంటూ నినాదాలు చేస్తూ ప్రధానికి స్వాగతం పలకడంతో ఈ వీడియో ప్రారంభమైంది. జకార్తాలోని అధ్యక్ష భవనంలో ఘన స్వాగత కార్యక్రమం, గౌరవ వందనం, సైనిక కవాతు, ఇరు దేశాధినేతల మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశాలు కూడా ఈ వీడియోలో ఉన్నాయి. అలాగే ఈ సమావేశాలు సందర్భంగా మోదీ చేసిన వ్యాఖ్యలను కూడా ఈ వీడియోలో ఉన్నాయి. కాగా, ఇండోనేషియా పర్యటన ముంగించుకున్న మోదీ, ఆస్ట్రేలియాకు బయలుదేరారు.

# సాదాబైనామా పరిష్కారాలు షురూ

-మొదటిపేజీ తరువాయి
మరొకరి చేతుల్లోకి మారడం
ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ భూములకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఉన్నారు
కొనుగోలు చేసిన సర్వే నంబర్ల విస్తీర్ణంలో వ్యత్యాసం ఉండటం
కొనుగోలు చేసిన సర్వే నంబరు, మోకాపై మరో సర్వే నంబరు ఉండటం
తిరస్కరణలే అధికం : సాదాబైనామాలో కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించేందుకు 2020 అక్టోబరు, నవంబరులో దరఖాస్తులు స్వీకరించారు. అప్పట్లో పలు కారణాలతో హక్కులు జారీ చేయలేదు. దీంతో ఏళ్ల తరబడి రైతులు నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూభారతి చట్టంలో సాదాబైనామా దరఖాస్తులకు హక్కులు కల్పిస్తున్నారు. కరీంనగర్? జిల్లాలో 40,862 సర్వే నంబర్లలో 35,323 దరఖాస్తులు వచ్చాయి. 2014కు ముందు కొనుగోలు చేసిన భూములకు హక్కులు కల్పించేందుకు అవకాశం ఉండగా చాలా మంది తప్పుడు పత్రాలు సమర్పించడం, ఇతర సమస్యలతో అధికారులు తిరస్కరిస్తున్నారు. ఇప్పటివరకు 9,237 దరఖాస్తులను తిరస్కరించారు. 8 మందినే అర్హులుగా తేల్చారు.

**పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులు**

రాష్ట్రంలో సాదా బైనామాల ద్వారా భూములు కొనుగోలు చేసిన వారిలో అర్హత కలిగిన చిన్న, సన్నకారు రైతులకు ఆ భూములపై చట్టబద్ధమైన హక్కులు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్?లో ఉండగా వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్? నిర్వహించి పురోగతిని సమీక్షించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మందికి నోటీసులు జారీ చేయగా మిగిలిన నోటీసులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



సాదాబైనామా దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నట్లు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో గ్రామస్థాయిలో విచారణలు నిర్వహించి సంబంధిత భూములపై అభ్యంతరాలను స్వీకరించి, నిశితంగా పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి సెక్షన్? 13(బీ) ప్రక్రియ ద్వారా సంబంధిత భూములపై పట్టాదారు? హక్కులు కల్పిస్తారు.

**3 లక్షల మందికి పైగా పట్టాలు జారీ**

భూభారతి అమలులో భాగంగా సర్వే మ్యాప్? ఆధారిత రిజిస్ట్రేషన్? విధానాన్ని పైలట్? ప్రాజెక్టుగా ప్రారంభించిన ప్రభుత్వం దానిని దశల వారీగా అన్ని జిల్లాలకు విస్తరించాలని నిర్ణయించింది. భూమి సర్వే, స్టాంపులు, రిజిస్ట్రేషన్?, రెవెన్యూ రికార్డులను ఒకే వ్యవస్థలో సమన్వయం చేయడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 3.65 లక్షలకు పైగా పట్టాదారు పాస్? పుస్తకాలు జారీ చేసినట్లు ప్రభుత్వ అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## నాకు మంత్రి పదవి ఇవ్వండి

# నీళ్లు ఎలా రావో చూస్తా

-మొదటిపేజీ తరువాయి
మంగళవారం రేవంత్ రెడ్డి ప్రసంగం సొల్లు తప్ప, ఏదీ నిజం లేదని, అబద్ధాలకు చొక్కా తొడిగితే రేవంత్ రెడ్డిలా ఉంటుందని ఎద్దేవా చేశారు. అబద్ధాల్లో నోబెల్ ఇవ్వాల్సి ఉంటే రేవంత్‌కే ఇవ్వాలని సూచించారు.

**తుమ్మిడిహట్టి పేరిట రూ.2,328 కోట్లు తిన్నారు**

కాంగ్రెస్ ఉన్నప్పుడే తుమ్మిడిహట్టికి ఒప్పందం అయినట్లు సీఎం చెప్పారని, తుమ్మిడిహట్టికి రూ.6,500 కోట్లు ఖర్చుపెట్టినట్లు సీఎం చెబుతున్నారని, 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయని హరీశ్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టిలో తట్టెడు మట్టి ఎందుకు తీయలేదు? ప్రశ్నించారు. పనులు చేయకుండా రూ.2,328 కోట్లు తిన్నారని, మట్నబిలైజేషన్ అడ్వాన్స్‌లు పేరిట కాంగ్రెస్ నేతలు రూ.2,328 కోట్లు తిన్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం రాగానే మట్నబిలైజేషన్ అడ్వాన్స్ విధానాన్ని తొలగించామని, తుమ్మిడిహట్టికి అనుమతి ఇవ్వాలని మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రిని కలిశానని అన్నారు.

కాంగ్రెస్ సీఎంలు కోరితేనే ఇవ్వలేదని, మీకు ఎలా ఇస్తామని ప్రశ్నించారని తెలిపారు. తుమ్మిడిహట్టి నిర్మాణానికి తాము అన్ని ప్రయత్నాలు చేశామని పేర్కొన్నారు. ప్రాజెక్టును కావాలని మార్చలేదని, నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ప్రత్యామ్నాయం చూసుకోవాలని కేంద్రం లేఖ రాసిందని, నీళు లేని చోట తుమ్మిడిహట్టి ప్రాజెక్టును కాంగ్రెస్ తలపెట్టిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అసత్య మాటలు మాట్లాడటం ఇప్పటికైనా మానాలని హితువు పలికారు.

"నీటిపారుదల మంత్రిగా నాకు 3 నెలలు అవకాశం ఇవ్వండి. నీళ్లు ఎలా రావో చూస్తా. కన్నెపల్లి నుంచి ఎల్లంపల్లి వరకు నీళ్లు తెస్తా. నీళ్లు తీసుకురాలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా. ఈ మూడు నెలలపాటు జీతం, కారు, ఫ్యూన్, ఫ్యాన్ ఏమీ వద్దు. నాకు పదవులు ఏం కొత్త కాదు. 13 ఏళు మంత్రిగా చేశాను"

**రాజీనామా చేస్తా**

సీఎం తీరు దొంగే దొంగ అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. తుమ్మిడిహట్టిని 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర అనుమతి ఇచ్చిందని చెప్పారని, ఒకవేళ అనుమతి ఇచ్చింది నిజమే అయితే రేవంత్ రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెడితే రాజీనామా చేస్తామని సవాల్ చేశారు. తుమ్మిడిహట్టి నిర్మిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిందని, కాంగ్రెస్ వచ్చి రెండున్నరేళ్లు అయినా తుమ్మిడిహట్టి కోసం ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే అవినీతి ఉందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి



టీడీపీలో ఉండగా జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అని విమర్శించారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి పార్టీ మారగానే మాటమార్చారని వెల్లడించారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టవద్దని నిపుణులు చెప్పలేదని, మేడిగడ్డ వద్ద బ్యారేజీ వద్దని నిపుణులు చెప్పినట్లు సీఎం అసత్యాలు చెబుతున్నారని విమర్శించారు. తమ నివేదికను దృష్టిలో పెట్టుకునే మేడిగడ్డ నిర్మించినట్లు నిపుణులు అఫిడవిట్ ఇచ్చారని తెలిపారు. సీఎం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చిల్లర రాజకీయాల కోసం రైతులు, రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టడం సరైనదేనా? నిలదీశారు. వ్యాప్కోస్‌ను చెఫ్‌తో పోలుస్తూ రేవంత్ రెడ్డి మాట్లాడారని, చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టు కోసం వ్యాప్కోస్‌ను తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమేనని, చేవెళ్ల-ప్రాణహితకు వ్యతిరేకంగా లేఖలు వచ్చాయని, ప్రత్యామ్నాయం చూపాలని వ్యాప్కోస్‌ను కోరామని అన్నారు. నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా వ్యాప్కోస్‌కే పనులు అప్పగించిందని, రేవంత్ రెడ్డి పనులు అప్పగిస్తే కరెక్టు మేం చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. "తుమ్మిడిహట్టి వద్ద 160 టీఎంసీలు లేవని సీడబ్ల్యూసీ నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ వద్ద 240 టీఎంసీలు వాడుకోవచ్చని నివేదికలో పేర్కొంది. 160 టీఎంసీలు లేని దగ్గర ప్రాజెక్టు కట్టాలా? 240 టీఎంసీలు ఉండే దగ్గర ప్రాజెక్టు కట్టాలా?. అన్ని అనుమతులు తీసుకొనే మేడిగడ్డ బ్యారేజీ నిర్మించాం. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 16 టీఎంసీలు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 141 టీఎంసీలు. కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టు అంచనా రూ.1,400 కోట్ల నుంచి రూ.4 వేల కోట్లకు పెంచారు" - హరీశ్‌రావు, మాజీ మంత్రి

**మోటార్లు ఇప్పుడు ఆన్ చేసినా నీళ్లు వస్తాయి**

ఎస్‌ఎల్‌బీసీలో 8 మంది కార్మికులు చనిపోతే మృతదేహాలు కూడా తీయలేదని, రేవంత్ రెడ్డి తప్పిదం వల్ల వట్టెం పంప్‌హౌస్ కూలిపోయిందని తెలిపారు. నీళ్లు వదలకుండా నిల్వ చేసినందుకు వట్టెం పంప్‌హౌస్ కూలిపోయిందని, ఇసుక అక్రమ రవాణా కోసం పెద్దపల్లి జిల్లాలో బాంబులు పెట్టి చెక్‌డ్యామ్‌లు పేల్చారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి పాలనలో ఇన్ని కూలిపోతే కాంగ్రెస్ నేతలు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. 2022లో గోదావరి నది చరిత్రలో ఎప్పుడూ రానంత వరద వచ్చిందని, విపరీతంగా వరద రావడం వల్ల కన్నెపల్లి పంప్‌హౌస్ మునిగిందని, కన్నెపల్లి పంప్‌హౌస్ మునిగిన 45 రోజుల్లో మరమ్మతులు చేసి మోటార్లు ఆన్ చేశామని, కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఇప్పుడు ఆన్ చేసినా నీళ్లు వస్తాయని, బదనాం చేయడానికే ఉత్తమ్ మాట్లాడుతున్నారు తప్ప వాస్తవం లేదని వివరించారు.

**నీటిని వృథా చేస్తారా?**

కాంగ్రెస్ సర్కార్‌ను 'ఎక్స్' వేదికగా కేటీఆర్ ప్రశ్నించారు. మేడిగడ్డ వద్ద వృథాగా లక్షల క్యూసెక్కులు పోతున్నాయని, నీళ్లు లేక పల్లెల్లో రైతన్నలు కన్నీళ్లు పెడుతున్నారని అన్నారు. నీళ్లు లేక రైతులు కన్నీళ్లు పెడుతుంటే నీటిని వృథా చేస్తారా? అని నిలదీశారు. నిర్లక్ష్యం వహించి కాంగ్రెస్ సర్కార్ తమాషా చూస్తోందని మండిపడ్డారు.

## 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం




2026లో నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం దక్కడం పట్ల రాష్ట్ర క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా మౌలిక సదుపాయాల కల్పన, యువ క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడల విస్తరణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగానే తెలంగాణకు ఈ ప్రతిష్ఠాత్మక ఆతిథ్య అవకాశం లభించిందన్నారు. 2026 ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు తెలంగాణను ఆతిథ్య రాష్ట్రంగా ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుక్ మాండవియాలకు మంత్రి వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ ద్వారా దేశవ్యాప్తంగా వేలాది మంది యువ క్రీడాకారులు తెలంగాణకు రానున్నారని, రాష్ట్ర ఆతిథ్య సామర్థ్యాన్ని దేశానికి చాటిచెప్పే అవకాశం ఇదని మంత్రి పేర్కొన్నారు. సీఎం రేవంత్ మార్గదర్శకత్వంలో అన్ని శాఖల సమన్వయంతో ఈ క్రీడా మహోత్సవాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక క్రీడల నిర్వహణ తెలంగాణలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడంతో పాటు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి, భావితర క్రీడాకారులకు ప్రేరణగా నిలవడానికి దోహదపడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇప్పటివరకు పెండింగ్‌లోనే

-మొదటిపేజీ తరువాయి
కోసం అనుమతి ఇవ్వలేదని తెలిపారు.
కొత్త చట్టం ప్రకారం తాడిచర్ల-2 సింగరేణికి ఇవ్వబోమని ఆయన అన్నారు. యాక్టు రావడానికి ముందే సింగరేణికి తాడిచర్ల-2 కేటాయించారని తెలిపారు. ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి వాస్తవాలను వారి ముందుంచామన్నారు. మైనింగ్ లీజు పెండింగ్ పెట్టడం వల్ల సింగరేణికి నష్టమని వివరించామని చెప్పారు. గోదావరి బెల్ట్ కోల్ బ్లాక్‌లను వేలం లేకుండా సింగరేణికి ఇవ్వాలని కిషన్‌రెడ్డిని కోరామన్నారు. వేలం లేకుండా ఇస్తే కొత్త బ్లాక్‌లు కేటాయించినట్లు అవుతుందని తెలిపారు.

**బ్లాక్-3లో మైనింగ్ చేయడానికి వీలులేదు**

2022లో గిరిజన ప్రాంతంలో వేలం వేసి ప్రైవేటుకు అప్పగించారని ప్రస్తావించారు. గిరిజన ప్రాంతంలో మైనింగ్ ప్రక్రియను గిరిజనులు లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే చేయాలనేది చట్టమని గుర్తు చేశారు. 2022లో కోయగూడెం బ్లాక్-3 వేలం వేసి ప్రైవేటు సంస్థకు అప్పగించారని అన్నారు. నాటి నుంచి బ్లాక్-3లో మైనింగ్ చేయడానికి వీలులేదన్నారు. ఈ నేపథ్యంలో ఇది పెండింగ్‌లో ఉందన్నారు.

**వేల కోట్లు నష్టం వచ్చింది**

సింగరేణికి తాడిచర్ల-2 అప్పగించకపోవడం వల్ల వేల కోట్లు నష్టం వచ్చిందని భట్టి విక్రమార్క అన్నారు. సీఎం ఒత్తిడికి స్పందించి మైనింగ్ అనుమతి ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. మైనింగ్ అనుమతించారు అయితే కోల్‌బ్లాక్ కేటాయించామనడం సరికాదని ఆయన అన్నారు. తెలంగాణపై ప్రేమ ఉంటే గోదావరి బెల్ట్ కోల్‌బ్లాక్‌లు సింగరేణికి కేటాయించాలని కోరారు.
ఇలా చేయడం ఇదే తొలసారి : తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్మిక సంఘాలు అలాగే సింగరేణి యాజమాన్యం నుంచి విజ్ఞప్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పలుమార్లు చర్చించినట్లు వివరించారు. చివరగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. 2020 తర్వాత ప్రభుత్వ రంగ సంస్థకు వేలం లేకుండా బొగ్గు గనులను కేటాయించడం ఇదే తొలిసారని ఆయన తెలిపారు. సమగ్ర న్యాయపరమైన సలహాలు తీసుకున్న తర్వాతే తాడిచెర్ల-2 గనుల ఫైల్?పై సంతకం చేసినట్లు ఆయన వివరించారు.
అప్పట్లో ఎలాంటి స్పందనా రాలేదు : గతంలో ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు తాడిచెర్ల-2 గనులను సింగరేణికి కేటాయించాలని కేంద్రానికి లేఖలు రాశారు. అయినా అప్పట్లో కేంద్రం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు, ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. కానీ నేడు తమ ప్రభుత్వం ఆ పనిని పూర్తి చేసిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణిలో ఉత్పత్తి తగ్గుతోందని ప్రస్తావించారు. ఉపాధి అవకాశాలు తగ్గుముఖం పట్టాయన్నారు. వీటితో పాటు అప్పుల భారం కూడా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో వేలం ద్వారా కాకుండా నామినేషన్ పద్ధతిలో తాడిచెర్ల-2 బొగ్గు గనులను కేటాయించడం సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం

ఢిల్లీ: 53 లక్షల మెట్రిక్ టన్నుల కొనగోలుకు కేంద్రం అంగీకారం తెలిపినా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు గోస ఉద్యమం తరువాతనే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలును వేగవంతం చేసిందన్నారు. రైస్ మిల్లులలో మిల్లింగ్ వేగవంతం చేసి ఖీజ× కి బియ్యాన్ని పంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైనే ఉందని తెలిపారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు విషయంలో ,మిల్లింగ్ విషయంలో పక్కా వ్యవస్థతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలి.ఖరీఫ్ 2024-25 36 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలుకు అంగీకరిస్తే ఈరోజు వరకు 13-14 శాతం బియ్యం పంపలేదు.2024-26 ఖరీఫ్ సీజన్ బియ్యం ఇంకా ఖీజ× కి చేరలేదు. గతంలో బిఆర్ ఎస్ ఇదేవిధంగా వ్యవహరించింది. ధాన్యం కొనుగోళ్ల కోసం చీజణజ ద్వారా రాష్ట్రాలకు కేంద్రం రుణాలిస్తుంది.2024-26 లో 37 వేల కోట్లు రాష్ట్రానికి రుణాలు ఇచ్చాం" అన్నారు. 2026-27 లో కూడా సుమారు 23 వేల కోట్లు రుణాలు ఇచ్చామని ఢిల్లీలో కాంగ్రెస్ బీఆర్ఎస్ కలిసి ధర్నా చెయ్యండని అప్పుడు వాస్తవాలు చెబుతామని పేర్కొన్నారు. కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తుందని. రైతుల ధాన్యం ఉత్పత్తి స్థాయికి తగ్గట్టు మౌలిక వసతులు పెంచాలని. పేదలకు ఇచ్చే సన్నబియ్యంలో 70 శాతం నిధులు కేంద్రం నుంచే వస్తున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాగా ఈ రోజు కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన తెలంగాణ బీజేపీ నేతల బృందం కలిసింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్, ఎమ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, తెలంగాణ బిజెపి కిసాన్ మోర్చా నేతలు కేంద్రమంత్రిని కలిసి ధాన్యం కొనుగోళ్లు, బియ్యం సేకరణ అంశాలపై కేంద్రమంత్రి ప్రహ్లాద్‌కి వినతిపత్రం అందజేశారు.

## గందరగోళంగా సర్?!

## ఎన్యూమరేషన్? ఫారాల్లో అన్నీ తప్పులే

సాధారణ, మున్సిపాలిటీ ఎన్నికల్లో తప్పులతడకగా ఉన్న ఓటర్ల జాబితా మాదిరిగా ఎన్యూమరేషన్? ఫారాలు కూడా అలానే మారడంతో ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఒకే కుటుంబ సభ్యుల్లోని ఓటర్లు వేర్వేరు బూత్?లలో ఉంటుండగా తాజాగా పేర్లు ఒకరివి, ఫొటో మరొకరివి ప్రచురితం కావడంతో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. మరోవైపు డబుల్? ఓటర్లు, చనిపోయిన ఓటర్లు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతం ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్? ఫారాలు బీఎల్వోల దగ్గర ఉన్నాయి. ఆ ఓటరు ఓ కాలనీలో ఉండగా మరో ?కాలనీ బూత్?లో ఎన్యూమరేషన్? ఫారం ఉంది. అలాంటి ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు ఎక్కడ ఉన్నాయో తెలియని గందరగోళం నెలకొంటుంది.
కరీంనగర్ నగరంలో మంకమ్మతోటలో పంపిణీ చేసిన ఎన్యూమరేషన్? ఫారంలో పేరు మహిళది ఉండగా ఫొటో వద్ద మాత్రం పురుషుడిది ప్రచురితమైంది. అయితే వాస్తవంగా ఓటరు గుర్తింపుకార్డు ఆధారంగా ఈ ఫారాలు రావాల్సి ఉండగా ఇందులోనూ ఫొటోలు తారుమారు ఎలా అవుతాయనది ప్రశ్నల్లానే మిగిలిపోతున్నాయి.
బీఎల్వోలకు దొరకని ఓటర్లు : ఇక్కడ బూత్?స్థాయిలో ఉన్న ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్? ఫారాల చిరునామాలు దొరక్కపోవడంతో బీఎల్వోలు ఇబ్బందులు పడుతున్నారు. బూత్?లకు, ఇంటి నంబర్లకు తేడా ఉండటంతో వాటన్నింటినీ ఎలా పంపిణీ చేయాలని తలలు పట్టుకుంటున్నారు. బీఎల్వోల వెంట బీఎల్?ఏలు ఉంటే తప్ప సక్రమంగా పంపిణీ చేయడం సాధ్యం కావడం లేదనే అభిప్రాయముంది. చాలా చోట్ల రాజకీయ పార్టీలు నియమించుకున్న బూత్? లెవల్? ఏజెంట్లు క్షేత్రస్థాయిలో పని చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.
ఎన్యూమరేషన్? పత్రంలో ఎస్?ఐఆర్?-2002 వివరాలను ఏ బాక్సులో నింపాలి. ఎలా నింపాలి అనేది ఓటర్లకు తెలియడం లేదు.
ఒకవేళ 2002లో ఓటరుగా నమోదు అయితే ఆ వివరాలను ఎలా సేకరించాలి?
ఆన్?లైన్?లో వివరాలు తీసుకుందామంటే ఓటరు పేరు నమోదు చేస్తే ఎస్?ఐఆర్?-2002తో మ్యాచ్? కావడం లేదు.
చాలామంది ఓటర్లు పట్టణాలు, జిల్లాలు, రాష్ట్రాలు మారారు. అప్పటి వివరాలు ఇప్పుడు అందుబాటులో లేవు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలి?
మరికొందరి ఓటర్ల చిరునామాలు మారాయి. ప్రస్తుతమున్న ఇళ్లకే కొత్త ఇంటి నంబర్లు వచ్చాయి. పోలింగ్‌బూత్‌ల కేంద్రాలు, నంబర్లు మారాయి.
వందల్లో పోలింగ్‌బూత్‌లు ఉన్నాయి. ఏ బూత్?లో ఓటు ఉందో వెతకడం ఇబ్బందికరంగా మారుతోంది.

**ఎస్ఐఆర్-2002లో వివరాలు**

ఎన్యూమరేషన్ పత్రాల్లో రెండు బాక్సుల రూపంలో కాలమ్?లు ఉన్నాయి. ఓటరుకు ఎస్ఐఆర్-2002లో ఓటు నమోదై ఉంటే ఫస్ట్? బాక్సు కాలమ్?లో ఆ వివరాలను ఎంట్రీ చేయాలి. అందులో ఓటరు పేరు, గుర్తింపు, జిల్లా, రాష్ట్రం, నియోజకవర్గం సంఖ్య, భాగం సంఖ్య, క్రమ సంఖ్య వివరాలను నింపాలి. అయితే చాలామందికి ఈ వివరాలు తెలియడం లేదు. పట్టణాలు, నగర ప్రాంతాల్లో ఉంటున్న, ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారికి తమ పాత వివరాలను తెలుసుకోవడం కష్టంగా మారుతోంది.

## సంపాదకీయం

# ఆరేళ్లలో 67 లక్షల సైబర్ నేరాలు

ప్రపంచం మొత్తం మీద డిజిటల్ డేటాలో భారతదేశం ఇప్పుడు 20 శాతానికి చేరుకుంది. డిజిటల్ చెల్లింపులు, స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరగడంతో సైబర్ నేరాలు కూడా భారీగా పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు కృత్రిమ మేధస్సు (ఎఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీ ఉపయోగించి వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో ప్రజలను మోసగిస్తున్నారు. కొన్ని కోట్లు కొల్లగొడుతున్నారు. 2019- 2025 వరకు 67.32 లక్షల సైబర్ నేరాల కేసులు నమోదయ్యాయి. వీటిలో రెండింట మూడొంతులు అంటే 43.22 లక్షల కేసులు గత రెండేళ్ల లోనే నమోదు కావడం గమనార్హం. గత ఆరేళ్లలో సైబర్ మోసాల ద్వారా సుమారు రూ. 55,000 కోట్లు బాధితులు నష్టపోయారు. అంటే ప్రతి ఐదు రూపాయల్లో నాలుగు రూపాయలు సైబర్ మోసాల ఖాతాకే చేరాయి. అంతేకాదు అశ్లీల పదజాలం కూడా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లద్వారా వ్యాప్తి చెందుతోంది.రేప్ వీడియో, చైల్డ్ వీడియో ద్వారా పిల్లలకు సంబంధించిన అసభ్యకరమైన పదజాలంతో పెయిడ్ యాడ్స్ కనిపించాయని వాటిని క్లిక్ చేసిన వినియోగదారులు టెలిగ్రామ్ ఛానెళ్లకు మళ్లించి ఆ వీడియోలను విక్రయిస్తున్నారని ఓ మీడియా సంస్థ బయటపెట్టగా ప్రభుత్వం స్పందించి ఆ కంటెంట్‌ను వెంటనే తొలగించాలని సంబంధిత మెటా సంస్థను గట్టిగా హెచ్చరించింది. ఇలాంటి సంఘటనలు చాలా పెద్ద సమస్యలో ఓ చిన్నభాగం మాత్రమే. రోజురోజుకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుండగా, అంతకన్న వేగంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. వీటి నియంత్రణకు ప్రత్యేక నియంత్రణ చట్టాన్ని పరిశీలిస్తోంది. ఇప్పటివరకు డీప్‌ఫేక్స్, ఇతర సమస్యలను నివారించడానికి ప్రభుత్వం ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి)చట్టంపై ఆధారపడుతూ వచ్చింది అయితే ఎఐ వ్యవస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి, సాంకేతికతను సురక్షితంగా మార్చడానికి ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకు రావాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ పర్యావరణ వ్యవస్థ మనకు ఏర్పాటైంది. ఇందులో ఆధార్, యుపిఐ, ఓఎన్‌డిసి వ్యవస్థలు ఇమిడి ఉన్నాయి. ఆధార్ వల్ల ప్రజల గుర్తింపు స్థిరీకరణ జరగడమే కాక, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు నేరుగా చేరడానికి ఉపయోగపడుతుంది. యుపిఐ అన్నది తక్షణ చెల్లింపుల వ్యవస్థ. స్మార్ట్‌ఫోన్ ద్వారా చిల్లర వ్యాపారం నుండి పెద్దపెద్ద లావాదేవీల వరకు సెకన్లలో డబ్బులు పంపడానికి, స్వీకరించడానికి తోడ్పడుతోంది. ఓఎన్‌డిసి వాణిజ్య రంగాన్ని వికేంద్రీకరించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఓపెన్ నెట్‌వర్క్. దీని ద్వారా చిన్న వ్యాపారులు, స్థానిక విక్రేతలు, కూడా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించవచ్చు. ఈ ప్లాట్‌ఫారాలన్నీ సామాన్యుల దైనందిన జీవితాన్ని ఎంతో సులభతరం చేశాయి. ఇవి పాలనా వ్యవహారాలను, ఆర్థిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చాయి.ఈ సౌకర్యాలు ఎలా ఉన్నా డిజిటల్ దాడులు విస్తరించే ప్రమాదాలు కూడా పెరిగాయి. కృత్రిమ మేధస్సు సహాయంతో జరిగే సైబర్ దాడులను గుర్తించడం, వాటిని నివారించడం చాలా కష్టంగా మారుతోంది. ఈ దాడులు బ్యాంకింగ్, టెలికమ్యూనికేషన్స్, రక్షణ (డిఫెన్స్), విద్యుత్, ఆరోగ్య భద్రతరంగాలకు తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయి. కృత్రిమ మేధస్సు ఆధారంగానే సైబర్ నేరగాళ్లు అత్యంత నమ్మదగిన ఫిషింగ్ ఈ మెయిల్స్, డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ గుర్తింపులు, అధునాతన మాల్వేర్‌ను సృష్టిస్తున్నారు. సైబర్ సెక్యూరిటీ కనిపెట్టలేని విధంగా నిరంతరం తమ కోడ్‌ను మార్చుకునే మాల్‌వేర్‌ను సృష్టిస్తున్నారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న ఎఐ టూల్స్ సహాయంతో హ్యాకర్లు సాఫ్ట్‌వేర్‌లో లోపాలను అందరికన్నా ముందుగానే పసిగట్టి దాడులకు పాల్పడుతున్నారు. వీటిని నివారించడం సైబర్ సెక్యూరిటీ నిపుణులకు పెద్ద సవాలుగా మారింది. సైబర్ ముప్పులను నివారించడానికి ప్రభుత్వం అనేక ఆవిష్కరణలను ప్రవేశపెట్టింది. ఇండియా ఎఐ మిషన్‌తోపాటు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్‌టి ఇన్) వ్యవస్థను బలోపేతం చేసింది. జీరో ట్రస్ట్ అనే పద్ధతిని స్వీకరించింది.సాధారణ భద్రత విధానాల్లో ఒకసారి నెట్‌వర్క్ లోకి ప్రవేశించిన ఎవరినైనా లేదా ఏదైనా పరికరాన్ని నమ్ముతారు. కానీ జీరో ట్రస్ట్ విధానంలో, నెట్‌వర్క్ లోపల ఉన్నా లేదా బయట ఉన్నా ఎవరినీ గుడ్డిగా నమ్మరు. ఆ వినియోగదారుడి పనికి అవసరమైన డేటా, ఫైల్స్ లేదా అప్లికేషన్‌కు మాత్రమే అనుసంధానం కలుగుతుంది. దీనివల్ల డేటా రక్షణ కలుగుతుంది. సైబర్ దాడుల నుండి డేటాను కాపాడుకోడానికి ప్రభుత్వ ఏజెన్సీలు సిఇఆర్‌టి ఇన్ వంటి సంస్థలు భద్రతా లోపాలను గంటల వ్యవధి లోనే పరిష్కరించాలన్న నిబంధనలు తీసుకు వస్తున్నారు. భారత్ ఏ దేశంపై ఆధారపడకుండా ఇప్పుడు స్వంతంగా కృత్రిమ మేధస్సు సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. రూ.10,300 కోట్లకు పైగా బడ్జెట్‌తో కేంద్ర ప్రభుత్వం ఇండియా ఎఐ మిషన్‌ను ప్రారంభించింది. లక్షలాది మందికి ఉపయోగపడేలా జిపియు కంప్యూటింగ్ (గ్రాఫింగ్ ప్రాసెసింగ్ యూనిట్), స్టార్టప్ ఫండింగ్ వ్యవస్థలను అందుబాటు లోకి తెస్తోంది. ఏదేమైనా ఈ ప్రయత్నాలన్నీ విచ్ఛిన్నంగానే ఉంటున్నాయి. 2024లో దేశవ్యాప్తంగా మొత్తం 1,01,118 సైబర్ నేరాలు నమోదయ్యాయి. కాగా తెలంగాణలో వాటి సంఖ్య 27,230. అంటే తెలంగాణ వాటానే 27%గా నమోదయింది. రాష్ట్రంలో రోజుకు సగటున 75 సైబర్ నేరాల కేసులు నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇదే తరహాలో కర్ణాటకలో 21,993 కేసులు నమోదై రెండోస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో ఆర్థిక మోసాల బారిన పడుతున్న బాధితుల్లో తెలంగాణ వాసులు దేశంలోనే మొదటిస్థానంలో ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.క్రైమ్‌రేట్ ఏకంగా 71.1 : ఒకవైపు సైబర్ నేరగాళ్ల ముఠాలు తెలంగాణ వాసుల్నే లక్ష్యంగా చేసుకొని ఆర్థిక దోపిడీకి పాల్పడుతుంటే మరోవైపు అభియోగాల నమోదు రేటు అధమ స్థానంలో ఉండటం విస్తుగొలుపుతోంది. జనాభా ఆధారంగా రాష్ట్రంలో క్రైమ్‌రేట్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఏకంగా 71.1గా నమోదు అయింది. రెండోస్థానంలో ఉన్న కర్ణాటకలో అది 32.2. దేశవ్యాప్త సగటు 7.4 మాత్రమే ఉంది. రాష్ట్రంలో సైబర్ నేరాల తీవ్రత విషయంలో పోలీస్‌శాఖ వాదన మరోలా వినిపిస్తోంది. తమకు అందుతున్న ప్రతీ ఫిర్యాదుపై కేసు నమోదు చేస్తుండటంతోనే కేసుల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోందని పోలీసులు చెబుతున్నారు. ఏదేమైనా కేసుల నమోదులో ప్రథమ స్థానంలో ఉన్న తెలంగాణ పోలీసులు అభియోగపత్రాల నమోదు రేటులో మాత్రం ఘోరంగా విఫలమవుతున్నట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. రాష్ట్రంలో ఈ సగటు కేవలం 16.2 కాగా దేశవ్యాప్త సగటు ఏకంగా 31.6గా నమోదయింది.వీటికి సంబంధించిన ఏజెన్సీలు వేటికి అవే స్వతంత్రంగా పనిచేస్తున్నాయి తప్ప సమన్వయం కనిపించడం లేదు. ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ (14 సి)ను బలోపేతం చేయడం ద్వారా కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య సమన్వయం పెరిగి సైబర్ బెదిరింపుల ముప్పును ఎదుర్కోగలుగుతారు. భారత దేశం తన ఎఐ వ్యూహంలో కేవలం సాంకేతికతను అభివృద్ధి చేయడమే కాక, దానిని సైబర్ దాడుల నుండి రక్షించుకునే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవడం తప్పనిసరి

# మళ్లీ వరదకష్టాల్లో ముంబై



ఎప్పటి మాదిరే ముంబై మహానగరం భారీ వర్షాలతో తడిసి ముద్దయింది. గత ఆరు రోజుల కుంభవృష్టితో 13 మంది మరణించారు. జనావాసాలు వరద నీట మునగడం, చెట్లు కూలడం, రోడ్ల ఆచూకీ తెలియకుండా పోవటం, ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి వాహనదారులు దిక్కుతోచని స్థితికి చేరటం, రైళ్లన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోవటం, విద్యాసంస్థలన్నీ మూతప డటం, పరీక్షలు వాయిదాలు పడటం... ఇవన్నీ దాదాపు ప్రతియేటా ముంబై ప్రజలకు రివాజుగా మారాయి. ఒక పిటిషన్ విచారణ సందర్భంగా మంగళవారం బృహన్ముంబై కార్పొరేషన్(బీఎంసీ)ని అనవసరంగా నిందించవద్దని బొంబాయి హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. భూదురాక్రమణలకు పాల్పడటం, పేవ్‌మెంట్లు ఆక్రమించటం, చెత్తను ఎక్కడికక్కడ మురికి కాల్వల్లోకి తోసేయటం వంటి ధోరణులే సమస్యల్ని సృష్టిస్తున్నాయని తెలిపింది. అది నిజమే కావొచ్చుగానీ... అలాంటి ధోరణులను అరికట్టే బాధ్యత కూడా బీఎంసీదే. ఆ విషయంలో అది విఫలం కావటంవల్లనే ప్రతియేటా సమస్యలు తప్పడంలేదు.

వానాకాలం వచ్చిందంటే ముంబైలో పెనుగాలులు, కుంభవృష్టి ఏకకాలంలో విరుచుకుపడుతుంటాయి. భౌగోళికంగా ముంబై ఉన్న స్థానం అటువంటిది గనుక ఇది అనివార్యమైన పరిస్థితి. అయితే దాన్ని దృష్టిలో పెట్టుకుని చేయాల్సిందేమిటన్న అంశంపై సమగ్ర దృష్టి సారిస్తే పరిష్కారం లభించకపోదు. ప్రభుత్వాలు ఆ పని చేయవు. బీఎంసీ ఒత్తిడి తీసుకురాదు. ముంబై ఒకప్పుడు ఏడు దీవుల సమాహారం. వాటిమధ్య 1784 నుంచి 1845 వరకూ మట్టి నింపుతూ పోవటం వల్ల ఇప్పుడున్న భౌగోళిక రూపం వచ్చింది. సముద్ర మట్టానికి ఈ నగరం కేవలం 14 మీటర్ల ఎత్తులో ఉంటుంది. కొన్నిచోట్ల ఒకటి, రెండు మీటర్లకు మించి లేదు. ముంబై వరదనీట కోసం నాలుగు నదులున్నాయి. నాలాలున్నాయి. వీటి ద్వారా నీరంతా సముద్రంలో కలుస్తుంది. కానీ వర్షాల తీవ్రత వుండి, సముద్రపు పోటు అధికంగా ఉంటే ఇవి అక్కరకు రావు. భూ మాఫియాల పుణ్యమా అని తీరాన ఉన్న మడ అడవులు, చిత్తడి నేలలు మాయమై రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతుంటే నిలువరించే వ్యవస్థలు లేవు. బ్రిటిష్ కాలంనాటి డ్రెయినేజీ వ్యవస్థ, కాంక్రీట్ నిర్మాణాలు, మరోపక్క వలసలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి.

నీటితో కలిసి జీవించటం అలవాటు చేసుకుంటే, అందుకనుగుణమైన జీవన విధానం అలవరుచుకుంటే ఇంత చేటు సమస్య ఉండదు. టోక్యో నగరం ఇందుకు ఉదాహరణ. అక్కడ ప్రతియేటా తుపాన్లు తప్పవు. పర్యవసానంగా వరదనీరు ముంచె త్తుతుంది. దీన్ని అధిగమించటం కోసం 2006లో ప్రపంచంలోనే అతి పెద్ద భూగర్భ వరద నీటి మళ్లింపు వ్యవస్థను నిర్మించింది. నగరం కింద 50 మీటర్ల లోతులో 6.3 కిలోమీటర్ల పొడవునా భారీ టన్నెళ్లు ఏర్పరిచారు. భారీ వరద నీరు ముంచెత్తినప్పుడు అదంతా ఆ టన్నెళ్లకూ, అక్కడినుంచి అయిదు అతి పెద్ద బావుల్లోకీ... వాటినుంచి భారీ భూగర్భ ట్యాంకుల్లోకీ పోతుంది. అక్కడినుంచి శక్తిమంతమైన జెట్ ఇంజన్ పైపులతో ఆ నీటిని తోడి నగరం ఆవలి భాగంలోని ఎడొగావా నదిలోకి పంపుతారు. చైనాలోనూ స్పాంజ్ సిటీల పేరుతో నీటిని ఎప్పటికప్పుడు భూమిలోకి పంపే రంధ్రాలున్న రోడ్లు నిర్మించారు. నగరాల చుట్టూ కృత్రిమంగా చిత్తడి నేలలు ఏర్పరిచారు. ఇవన్నీ వర్షపు నీటిని పీల్చుకుని భూగర్భ జలాలుగా మారుస్తాయి. సాధారణ రోజుల్లో పిల్లలకు ఆట స్థలాలుగా, భారీ వర్షాల సమయంలో తాత్కాలిక చెరువులుగా మారే వాటర్ స్క్వేర్‌లు నిర్మించి రోటర్‌డ్యామ్ నగరాన్ని నెదర్లాండ్స్ ప్రభుత్వం కాపాడుకుంది.

ముంబై నగరాన్ని ప్రకృతి దయాదాక్షిణ్యాలకు వదిలిపెట్టడం కాక, అందుబాటులోని సాంకేతికతల సాయంతో తగిన ప్రణాళికలు రచించుకుంటే అక్కడి ప్రజలకు ప్రతియేటా ఈ తిప్పలు తప్పుతాయి. మాఫియాలను నియంత్రించటం, మౌలిక సదుపాయాలు... ముఖ్యంగా రవాణాను మెరుగుపరచటం వంటివి చేస్తే నగరం కిక్కిరిసిపోయే పరిస్థితిని నివారించవచ్చు. బ్రిడ్జిల నిర్మాణం, రోడ్ల వెడల్పు పేరుతో భారీ ప్రాజెక్టులు చేపట్టి అవి ఏళ్లతరబడి కొనసాగించటంవల్ల జనజీవనం స్తంభించిపోతోంది. వర్షాకాలం ఇదంతా అనేక రెట్లు పెరుగుతోంది. ఇప్పటికైనా మహారాష్ట్ర ప్రభుత్వం మేల్కొనాలి.

# నీళ్లు ఎత్తిపోస్తరా.. డెల్టాకు వదిలేస్తరా?



తెలంగాణలో సూపర్ ఎల్ నినో కరువును తీవ్రతరం చేసింది. అదే సమయంలో రాజకీయ వేడిని కూడా పెంచింది. ఈనెల 5న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు కాంగ్రెస్.. సర్కార్ కల్పించిన అనేక అడ్డంకులను అధిగమించి కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించారు. గోదావరి నదిలో ప్రవహిస్తున్న లక్ష క్యూసెక్కుల నీటిని చూపించి, ఈ నీటిని ఎత్తిపోసి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకపోతే తమకు అప్పజెప్తే వారం రోజుల్లో నీటిని ఎత్తిపోసి, రిజర్వాయర్లను నింపి చూపిస్తామని సవాల్ విసిరారు. ఇందుకు సర్కార్ ఒప్పుకోని పక్షంలో వేలాదిమంది రైతులతో కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ముట్టడించి తామే పంపులను ఆన్ చేస్తామని హెచ్చరించారు.

బీఆర్ఎస్ బృందం కన్నెపల్లి పంప్ హౌస్ ను సందర్శించడం, ఆ తర్వాత రైతు హెచ్చరికలతో రాష్ట్రంలో మరింత రాజకీయ వేడిని రాజేసింది. బీఆర్ఎస్ సవాల్‌కు కౌంటర్‌గా 6వ తేదీన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆ నెపాన్ని ఎన్‌డీఎస్‌ఏ మీదకు నెట్టి, బరాజ్‌ల మరమ్మతులు పూర్తయ్యేదాకా వాటిల్లో నీటిని నింపే ప్రసక్తే లేదని ప్రకటించారు. 7వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సహచర మంత్రివర్గ సభ్యులతో కలిసి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో అసలు వర్షాలే లేవు, వరదలే లేవు, నీటిని ఎట్లా ఎత్తిపోయాలని సాక్షాత్తు సీఎం ప్రశ్నించారు. ఇది అవగాహనారాహిత్యంతోనా లేదా సమాచారలోపం వలన అన్న మాటనా తెలియదు. గతంలో కూడా సీఎం ఇటువంటి తప్పుడు మాటలు మాట్లాడి సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్‌కు గురైన సందర్భాలు ఉన్నాయి. సీఎం మాటలు ఎంత సత్యదూరమో ప్రతిరోజూ కేంద్ర జల సంఘం నమోదు చేస్తున్న గేజ్ రీడింగ్స్ చూస్తే తెలుస్తుంది\ాశీశ్రీ\ఱఅఎం

నిజానికి ఈనెల 5న కేటీఆర్ పర్యటనలోనే కనిపించిన వాస్తవం అది. మేడిగడ్డ బరాజ్ వద్ద పెద్దఎత్తున ప్రవాహాలు ఈనెల 1వ తేదీ నుంచే నమోదవుతున్నాయి. 8వ తేదీ ఉదయం 9 గంటలకు మేడిగడ్డ వద్ద 1,02,300 క్యూసెక్కులు, సమ్మక్క బరాజ్ వద్ద 1,30,000 క్యూసెక్కులు నమోదైంది. అంటే మేడిగడ్డ నుంచి రోజుకు 2 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకోవడానికి అనుకూలంగా గోదావరిలో ప్రవాహాలు ఉన్నాయి. ప్రభుత్వం మాత్రం ఎన్‌డీఎస్‌ఏ విధించిన ఆంక్షలను సాకుగా చూపించి ఈ ప్రవాహాలను ఎత్తిపోయలేమని మొండిగా వాదిస్తున్నది. మేడిగడ్డ సహా అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో కూడా నీటిని నింపకూడదని ఎన్‌డీఎస్‌ఏ ఆంక్షలు పెట్టిన మాట వాస్తవమే. మూడు బరాజ్‌లు ఒకేరకంగా డిజైన్, నిర్మాణ పద్ధతులు అవలంబించినందున మేడిగడ్డలోని కుంగుబాటు అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో కూడా సంభవించే అవకాశాలు ఉంటాయి. కనుక పరీక్షలు జరిపి, అనుమానం నివృత్తి చేసుకున్న తర్వాత లేదా ఏమైనా లోపాలు ఉన్నాయని పరీక్షల్లో నిర్ధారణ అయితే వాటి మరమ్మతులు పూర్తయ్యాకే నీటిని నిల్వ చేయాలని ఎన్‌డీఎస్‌ఏ భావించింది. అంతేకానీ అక్కడ లోపాలు ఉన్నాయని నిర్దిష్టంగా ఏమీ చెప్పలేదు. అయితే అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో మేడిగడ్డలో ఉన్నట్టు కట్టడంలో ఎటువంటి కుంగుబాటుగాని, పగుళ్లుకాని లేవు. వాటిలో ఇంజినీర్లు గమనించింది కేవలం బుంగలు మాత్రమే. ఆ బుంగలను 2021లోనే కెమికల్ గ్రౌటింగ్ చేసి పూడ్చేశారు. ఆ తర్వాత అక్కడ మళ్లీ బుంగలు ఏర్పడలేదు. స్వచ్ఛమైన నీరు బయటకు రావడం కనిపించింది. మట్టి, ఇసుక లేకుండా కేవలం స్వచ్ఛమైన నీరు బయటకు రావడం మామూలు విషయం. అదేమీ ప్రమాద సంకేతం కాదు. అన్ని మట్టికట్టల నుంచి ఇటువంటి ఊటలు వస్తాయి. వాటిని మట్టికట్ట కింద కట్టిన కాలువల ద్వారా వాగులోకి పంపిస్తారు. ఆ నీటిలో మట్టి లేకపోతే ఆ ఊటలు రావడంతో మట్టికట్ట సురక్షితంగా ఉన్నదని భావించవచ్చు. అటువంటి ఊటలు రాకపోతేనే మట్టికట్ట కూలిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నది. మట్టికట్టలోనే కాదు.. కాంక్రీట్ డ్యామ్‌లలో గోడల నుంచి కూడా నీటిఊటలు వస్తాయి. నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్ లాంటి డ్యామ్‌ల్లో నిర్మించిన గ్యాలరీల్లో వాటిని చూడవచ్చు. ప్రతీరోజు వాటిని సంప్‌లోకి పంపి, అక్కడ నుంచి పంప్ చేసి నదిలోకి వదులుతారు. పరిమితి మించని నీటి ఊటల వల్ల మట్టికట్టలు, కాంక్రీట్ డ్యామ్‌లకు ఏ ప్రమాదమూ వాటిల్లదు. అది సహజమైనదే. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో కూడా బుంగలను పూడ్చివేసిన తర్వాత ఇటువంటి స్వచ్ఛమైన నీటి ఊటలే కనిపించాయి. 2023 అక్టోబర్‌లో కుంగుబాటు తర్వాత మూడు బరాజ్‌లను ఫ్రీ ఫ్లో కండిషన్‌లోనే పెట్టారు. ఆ తర్వాత 2024, 2025 లలో భారీ వరదలు సంభవించినప్పుడు మేడిగడ్డ బరాజ్‌లో అదనపు పగుళ్లు కాని, కుంగుబాటు కాని రాలేదు. బరాజ్‌లో నిర్మాణ లోపాలు, డిజైన్ లోపాలు, నాణ్యతాలోపాలు ఉంటే కుంగుబాటు తర్వాత వచ్చిన భారీ వరదలు మొత్తం బరాజ్‌ను నాశనం చేసి ఉండేవి. కాని అట్లా జరుగలేదు. 2023లో ఏమి జరిగిందో అక్కడే ఆగిపోయింది. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు కూడా ఆ వరదలను తట్టుకొని నిలబడ్డాయి. వరదను సురక్షితంగా కిందికి పంపించాయి. గోదావరి నదే మూడు బరాజ్‌లు పటిష్టంగా ఉన్నాయని నిరూపించింది. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు సురక్షితంగా ఉన్నాయన్న సంగతి ప్రాజెక్టు ఇంజినీర్లకు తెలుసు. వారే 2025లో మేడిగడ్డతో సంబంధం లేకుండానే కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ 1ని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ఇన్‌టేక్‌కు వంద మీటర్ల దిగువన 96 మీటర్ల ఎత్తుకు ఒక రబ్బర్ డ్యామ్ నిర్మిస్తే నీటిని పంప్‌హౌస్‌లోకి మళ్లించవచ్చు. అక్కడి నుంచి గ్రావిటీ కాలువ ద్వారా అన్నారంనకు, అక్కడ నుంచి సుందిళ్ల, ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోసుకోవచ్చునని ప్రభుత్వానికి నివేదించారు.

ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టులో లింక్ 1ను ఆపరేషన్‌లో పెట్టే ఉద్దేశం లేదు కనుకనే ఆ నివేదికను తొక్కిపెట్టింది. తమ్మిడిహట్టి నుంచి నీటిని ఎల్లంపల్లికి కాకుండా సుందిళ్లకు తరలించాలని ప్లాన్ సిద్ధం చేస్తున్నది. ఆ బరాజ్‌లు సురక్షితం కాకపోతే సుందిళ్లకు తరలించడం దేనికి? అంటే నీటిని ఎత్తిపోయకపోవడానికి ఇప్పుడు ప్రభుత్వం చెప్తున్న కారణాలు సమంజసమైనవి కావని తెలుస్తునే ఉన్నది. 2024, 2025లో భారీ వర్షాలు కురిసినందున శ్రీరామ్‌సాగర్, ఎల్లంపల్లి, కడెం, మిడ్‌మానేరు, లోయర్ మానేరు, ఇతర జలాశయాల్లో, చెరువుల్లో నిండుగా నీరు లభ్యమైంది. కాబట్టి ప్రభుత్వాన్ని కన్నెపల్లి పంపులను ఆన్‌చేసి నీటిని ఎత్తిపోయాలని ఎవరూ డిమాండ్ చేయలేదు. ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటికే 42 శాతం లోటు వర్షపాతం నమోదైంది. భూగర్భజలాలు అడుగంటిపోయాయి. సాగునీటికే కాదు, తాగునీటికి కూడా కొరత ఏర్పడిన పరిస్థితి నెలకొన్నది. ఇంతటి కరువులో కూడా మేడిగడ్డ వద్ద వరద ఉధృతి ఉన్నది. నీటి లభ్యత ఇక్కడ మాత్రమే ఉన్నది. కరువు సృష్టించిన ప్రకృతి, ఈ కరువును ఎదుర్కోవడానికి ప్రాణహిత జలాలను తెలంగాణకు కానుకగా ఇచ్చింది. కాబట్టి కరువు నేపథ్యంలో రాబోయే దుర్భిక్ష పరిస్థితులను అధిగమించేందుకు కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి, ఎగువన జలాశయాల్లో నిల్వ చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు. ఇందుకు మార్గాలను అన్వేషించాలని తెలంగాణ పౌరసమాజం, ఇంజినీర్లు, రైతులు, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బరాజ్‌ల నిర్మాణంలో పాల్గొన్న ఇంజినీర్లు, అనుభవజ్ఞులైన విశ్రాంత ఇంజినీర్లతో సమాలోచన చేస్తే పరిష్కార మార్గాలు లభిస్తాయి. అదే సమయంలో ఎన్‌డీఎస్‌ఏకు ఇక్కడి వాస్తవ పరిస్థితులను వివరించి వారి సూచనలను కూడా పొంద వచ్చు. ఇప్పుడు కావలసింది రాజకీయ పరిణతి, విజ్ఞత, ప్రజలు, రైతులకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి మాత్రమే. రాజకీయ క్రీడ ఆడటానికి ఇది సమయమూ కాదు, సందర్భమూ కాదు. మరొక ప్రశ్న కూడా ముందుకు వస్తున్నది. కాళేశ్వరం బరాజ్‌లకు ఉన్న ఆంక్షలు సమ్మక్క బరాజ్‌కు లేవు కదా! అక్కడ ఈ రోజు 1,30,000 క్యూసెక్కుల వరద కిందికి పోతున్నది కదా! ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి కదా! మరి దేవాదుల పంపులు ఆన్ చేయడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోవడం లేదు? రాజకీయ భేషజాలకు పోకుండా కన్నెపల్లి పంపులను, దేవాదుల పంపులను తక్షణమే ఆన్ చేసి, సాగు, తాగు అవసరాల కోసం నీటిని ఎత్తిపోయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఆ బాధ్యతను నెరవేరుస్తారా? లేదా గోదావరి జలాలను గోదావరి డెల్టా ఆయకట్టు అవసరాలను తీర్చడానికి వదిలేస్తారా?

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**ముఖ్య మంత్రి ఫోటో కి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండల కేంద్రంలో రైతు భరోసా నిధులు జమ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి కిషన్ నాయక్, సింగల్ విండో డైరక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, డీసిసి అధ్యక్షులు భూపతిరెడ్డి, డీసీసీ కార్యదర్శి మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందని పేర్కొన్నారు. రైతు భరోసా నిధులు వానాకాలం పంటల పెట్టుబడి సాగుకింద దాదాపు రూ.9వేల కోట్ల నిధులను దశలవారీగా రైతుల ఖాతాలో జమ చేయడం అన్నదాతలు హర్షించదగ్గ శు భ పరిణామం అని అన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ,



ఉచిత విద్యుత్ రైతులకిచ్చిన ప్రతీహామీని కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారీగా అమలు చేస్తుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్,జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, సర్పంచులు గన్యా నాయక్, శ్రీను నాయక్,మమత లక్ష్మణ స్వామి, వార్డు సభ్యులు గుద్దేటి కిష్టాల్, ముదిగొండ రమేష్,వాణి పురుషోత్తం చారి, సీనియర్ నాయకులు చిమ్ముల తిరుపతిరెడ్డి, కృష్ణ ముదిరాజ్, ఎండీ రషీద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలి

**108,102,1962 అంబులెన్స్ లు ఆకస్మిక తనిఖీ చేసిన అధికారి వరప్రసాద్ రాజు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అను సంధానంతో జీవికే ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో నడుస్తున్న 108, 102 అత్యవసర అంబులెన్స్ సేవల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వాహనాల అధికారి వరప్రసాద్ రాజు అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని అంబులెన్స్‌ను జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అంబులెన్సులను రికార్డులను పరికరాలను ఇంజన్ ను పరిశీలించి ప్రజలకు అత్యవసర సేవల గురించి 102 అమ్మఒడి ద్వారా గర్భిణీలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎలాంటి అలసత్వం చేయకుండా సత్వరంగా సేవలు



అందించాలన్నారు నాగర్ కర్నూల్ జిల్లాలో సిబ్బంది పనితీరు బాగుందని ప్రభుత్వం సహకారంతో ప్రజలకు అందిస్తున్న సేవలు ఎంతో బాగున్నాయని సిబ్బందిని అభినందించారు. అమ్మ ఒడి సేవ గర్భిణీ స్త్రీలకు వరమని అధికారులు ప్రతి గర్భిణి ఈ సేవను ఉపయోగించుకోవాలని సూచించారు ఈ సేవలపై ఆశ కార్యకర్తల్లో ప్రజలు అవగాహన పెంచడంలో ఆశా కార్యకర్తలు ప్రజల్లో అవగాహన పెంచడంలో ముందుండి సహకరించాలన్నారు. ప్రజలు అత్యవసరము సమయంలో అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈఎంఈ శ్రీనివాసులు, సిబ్బంది వరప్రసాద్, శ్రీనివాస్, అరుణ్, డాక్టర్ వివేక, తేజ, ఉన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య సేవలు

**శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఎస్ఐ శేఖర్**

**రెండవ రోజు 64 మంది కి కంటి శుక్లాల ఆపరేషన్ పూర్తి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో తలకొండపల్లిలోని శ్రీ దేవకి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఐదు రోజులుగా శిబిరానికి 4,300 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా, 2,520 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ,1,618 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ, చేయడం జరిగింది.142 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు,ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన తలకొండపల్లి ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించడం నిజంగా అభినందనీయమైన విషయమన్నారు, సాధారణంగా కంటి శస్త్రచికిత్సలు చేయించుకోవడానికి పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటాయని, అలాంటి వారికి ఎలాంటి ఖర్చు లేకుండా కంటి పరీక్షలు, ఉచిత కంటి అద్దాలు, అవసరమైన వారికి శుక్లాల శస్త్రచికిత్సలు అందించడం ఎంతో గొప్ప సేవ అని కొనియాడారు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజా సేవను బాధ్యతగా భావిస్తూ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని, వేలాది మంది ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు, ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి






చేశారు,అనంతరం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి లభిస్తున్న అపూర్వ స్పందన ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు,ఐదు రోజుల వ్యవధిలోనే వేలాది మంది శిబిరాన్ని సందర్శించి ఉచిత కంటి పరీక్షలు, కంటి అద్దాలు, శుక్లాల శస్త్రచికిత్సల సేవలను పొందడం ఈ కార్యక్రమం విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు ఉచిత కంటి పరీక్షలు, 12వ తేదీ వరకు కంటి శుక్లాల శస్త్రచికిత్సలు కొనసాగనున్నందున తలకొండపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు అందించే దిశగా సుంకిరెడ్డి కృషి కొనసాగుతుందని తెలిపారు. ఐదవ రోజు వివరాలు దాదాపు 1,100 మందికిపైగా శిబిరాన్ని సందర్శించారు,710 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు, 440 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు,30 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు, రెండవ రోజు కొనసాగిన కంటి శుక్లాల ఆపరేషన్లలో మరో 34 మంది పేషెంట్లకు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేశారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కళ్యాణ్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు విజయ్ కుమార్,రఘు, యాదయ్య,మల్లేష్, శ్రీపతి, శేఖర్, కాకి శివ,భాస్కర్, సాయి కిరణ్, శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలుమరువలేనివి

**జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసిన కాంగ్రెస్ నాయకులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు అనంతరం రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్న సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్ పర్సన్ భర్త బృంగి ఆనంద్ కుమార్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఖలీల్ , జీడిపల్లి సర్పంచ్ భీమ్లా నాయక్, కాంగ్రెస్



పార్టీ పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ లు ఎజాస్, కౌన్సిలర్ భర్త మక్బూల్ , చిత్తరీ శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రమాకాంత్ రెడ్డి, సయ్యద్ మసూద్ , కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ,శివ కృష్ణ, సంతోష్ ,భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎదుల శంకర్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి

**విద్యార్థి సంఘం నాయకుడు పెరుమాండ్ల సురేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఎదుల శంకర్ మిడ్జిల్ నిర్వహించిన 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం కృతజ్ఞత బహిరంగ సభ లో తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన యువకుడు మరియు యువజన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎదుల శంకర్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం శంకర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని రేవంతన్నను చేతులు జోడించి ఒక కాంగ్రెస్ కార్యకర్త గా వేడుకుంటున్నాను వారు పార్టీకి చేసిన సేవలను గుర్తించి వారి కుటుంబానికి అండగా నిలుస్తారని ఆశిస్తూ తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ బరువెక్కిన భాదాప్త హృదయాలతో సీఎం రేవంతన్నను వేడుకుంటూ ఎదుల శంకర్ కి జోహార్లు తెలియజేశారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

అమనగల్ మున్సిపల్ పరిధిలోని 2 వార్డ్ మూర్తుజపల్లి గ్రామానికి చెందిన ముచర్ల మల్లేష్ తండ్రి బుడ్డయ్య, కానుగుల పార్వతమ్మ భర్త నారాయణ నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం జరిగింది స్థానిక బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ 2 వార్డ్ కౌన్సిలర్ కాలే యశోదమ్మ, కాలే విక్రమ్, వరికుప్పల బాబు, గండికోట వీరేష్,తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన సంగోజ్ ప్రవీణ్ చారిఅనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ మాజీ అధ్యక్షులు ధ్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ధ్యాప నిఖిల్ రెడ్డి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించిన ధ్యాప నిఖిల్ రెడ్డి కి ధన్యవాదాలు



**ఆంజనేయ స్వామి ఫోటో బహుకరించిన ఆలయ కమిటీ చైర్మన్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలం లోని ఊర్కొండపేట శ్రీ శ్రీ శ్రీ పబ్బతి అయాంజనేయ స్వామి వారి పాలకమండలి ఎంపిక చేయడంతో పాటు ఆలయ అభివృద్ధికి 10 కోట్లు కేటాయింప జేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి అందుకు సహకరించిన మాధారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ అధ్యక్షులు ధ్యాప నిఖిల్ రెడ్డి నీ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసిన అనంతరం ఆంజనేయస్వామి ప్రతిమని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**కమీషనర్ మహముద్ షేక్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకం లో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ను విజయవంతం చేయాలని పట్టణ ప్రజలకు సూచించిన మున్సిపల్ కమిషనర్ షేక్ మహ్మద్ ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారం లను తగిన వివరాలతో నింపి వెంటనే బూత్ లెవెల్ అధికారులకు అందజేయాలని కమిషనర్ షేక్ మహ్మద్ సూచించారు. విషయంలో పట్టణం లో బూతు లెవెల్ అధికారులు తీసుకున్న ఎన్యూమరేషన్ ఫామ్ ల ఆన్లైన్ లో పొందుపరుస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిఎల్ఓ సూపర్వైజర్ మరియు బిఎల్వోలు పాల్గొన్నారు.



# తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**చిత్ర పటానికి నివాహాలు అర్పించిన మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



తలకొండపల్లి మండల కేంద్రంలో అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,మహానీయత కు చిరునామా మానవత్వానికి ప్రతిరూపం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పేదవాడి ఇంట్లో ఆరోగ్యానికి భరోసా ఇచ్చిన ఆరోగ్యశ్రీ ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆశాకిరణమైన 108 అంబులెన్స్ ఆకలితో అలమటించే కుటుంబాలకు అండగా నిలిచిన రూ.2 బియ్యం ఇవన్నీ ఒక నాయకుడి పాలన కాదు, ఒక తండ్రి ప్రేమకు నిదర్శనం. పాలకుడిగా పదవి చేపట్టలేదు... ప్రజల కష్టాలను తన బాధగా మోసిన ప్రజా నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారు. కన్నీటి కళ్లలో ఆశను నింపిన నాయకుడు. నిరుపేద హృదయాల్లో దేవుడిలా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం. అధికారంలో ఉన్నంతకాలం ప్రజల కోసం జీవించారు.అధికారాన్ని విడిచినా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. ఆరోగ్యశ్రీతో ఆరోగ్యాన్ని 108తో ప్రాణాలను రైతుకు ఉచిత విద్యుత్‌తో వ్యవసాయాన్ని ఫీజు రీయింబర్స్ మెంట్‌తో విద్యార్థుల భవిష్యత్తును. గృహ పథకాలతో పేదల కలలను సాకారం చేసిన మహానేత. ప్రజల కన్నీటిని తుడిచిన చేయి.పేదల గుండెల్లో దేవుడిగా నిలిచిన పేరు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని ఆయన అన్నారు.అనంతరం రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల ఫేజ్-2 బొగ్గు బ్లాకు కేటాయింపు స్వాగతం

**కేంద్ర నిర్ణయంపై మోదీ, కిషన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**సింగరేణి అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది: కందుల సంధ్యారాణి**

అగ్నిధార న్యూస్,( రామగుండం):



తాడిచర్ల బొగ్గు బ్లాకు ఫేజ్-2ను సింగరేణి సంస్థకు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు, కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. తాడిచర్ల బొగ్గు బ్లాకు ఫేజ్-2ను సింగరేణికి కేటాయించడం ద్వారా సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు తెలంగాణలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాల పరిరక్షణతో పాటు సంస్థ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.ఈ నిర్ణయం సింగరేణి భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొన్న ఆమె, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి సింగరేణి కార్మికులు, ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ మోర్చా నాయకులు ఎస్. కుమార్, జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, ఎన్‌టీపీసీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్, కోదూరు రమేష్, తూముల వెంకటేశ్వరరావు, కొట్టే నరేష్, జక్కుల ప్రవీణ్, పద్మ, పాకాల నరసింహారెడ్డి, తిరుమల, ఎల్తూరి రాజయ్య, సరిత, గంగరాజు, కటికనేని రఘు, జనగామ సాగర్, పంగ రవి, రామగిరి నరేష్, హనుమాన్ల వెంకటేష్, అంజి సిలివేరు, సిలారపు కళ్యాణ్, సంపూర్ణ, రజిత, మంగ, రవళి, కవిత, రాజమ్మ, ప్రవీణ్, రాజు, వర్షిత్, బుంగ మహేష్, అభిలాష్, రాబడి సాయి, గుంపుల వంశీ, భేతి సునీల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించకపోతే ఆగస్టు 15 నుంచి సింగరేణిలో సమ్మె

**అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమం**

**ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

**31 డిమాండ్లపై యాజమాన్యం వెంటనే స్పందించాలని హెచ్చరిక**

అగ్నిధార న్యూస్,(రామగుండం):



సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం ఏఐటియుసి ఇచ్చిన సమ్మె నోటీసులోని 31 డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించకపోతే ఆగస్టు 15 నుంచి అన్ని కార్మిక సంఘాలతో కలిసి నిరవధిక సమ్మెకు దిగుతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు.బుధవారం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి ఆఫీస్ బేరర్లు, పిట్ కార్యదర్శులు, మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలు రాజకీయ పార్టీలతో కాకుండా కార్మిక సంఘాల పోరాటాల ద్వారానే పరిష్కారమవుతాయని అన్నారు.

**'బాయి బాట' పర్యటనలతో ప్రయోజనం లేదు**

గత కొంతకాలంగా కొన్ని రాజకీయ పార్టీలు 'బాయి బాట' పేరుతో సింగరేణిలో పర్యటిస్తూ కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి పర్యటనల వల్ల కార్మికులకు గానీ, సంస్థకు గానీ ఎలాంటి ప్రయోజనం ఉండదని విమర్శించారు. రాజకీయ పార్టీలు సింగరేణి అభివృద్ధి, కొత్త గనుల ఏర్పాటు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంస్థకు రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిల విడుదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

**జూలై 10లోపు చర్చలు జరపాలి**

సమ్మె నోటీసులోని డిమాండ్లపై ఈ నెల 10లోపు యాజమాన్యం, యూనియన్ మధ్య చర్చలు జరపాలని ప్రాంతీయ కార్మిక కమిషనర్ (ఆర్ఎల్‌సీ) సూచించారని తెలిపారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే సమ్మె అనివార్యమవుతుందని స్పష్టం చేశారు.

**గుర్తింపు సంఘం పదవీకాలం నాలుగేళ్లే కావాలి**

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం పదవీకాలం నాలుగు సంవత్సరాలు ఉండాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తోందన్నారు. రెండేళ్లు పూర్తయ్యాయని ఎన్నికలు నిర్వహించాలని కొన్ని సంఘాలు కోరుతున్నాయని, దానిని ఏఐటియుసి అంగీకరించదని చెప్పారు. అవసరమైతే కోర్టును ఆశ్రయించి ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు. గతంలో టిబిజికెఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆరేళ్లు గడిచినా ఎన్నికలపై ఎవరూ ప్రశ్నించలేదని, ఇప్పుడు ఏఐటియుసి అధికారంలో ఉండగానే ఎన్నికల డిమాండ్ చేయడం వెనుక ఉద్దేశమేంటో కార్మికులకు చెప్పాలని ప్రశ్నించారు.సమావేశానికి ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు బోగ సతీష్‌బాబు అధ్యక్షత వహించారు. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లాగౌడ్, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను తదితరులు ప్రసంగించారు. సమావేశంలో బ్రాంచి నాయకులు, పిట్ కార్యదర్శులు, మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గెజిట్‌లో 'నేతకానీ' పేరు సవరణకు మంత్రి ఆదేశాలు

**ఎస్సీ అభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచన**

**మంత్రి వివేక్ వెంకటస్వామికి నేతకానీ సేవా సంఘం కృతజ్ఞతలు**

అగ్నిధార న్యూస్,(హైదరాబాద్):



రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గెజిట్‌లలో తమ కులానికి సంబంధించిన పేరు తప్పుగా నమోదవుతోందని నేతకానీ (మహర్) సేవా సంఘం ప్రతినిధులు రాష్ట్ర మైనింగ్, కార్మిక, ఉపాధి కల్పన శాఖల మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నేతకానీ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ప్రతినిధులు, అధికారిక గెజిట్‌లలో ఉండాల్సిన 'నేతకానీ' అనే పేరుకు బదులుగా 'మలసాలె', 'నెట్కానీ' వంటి తప్పులు నమోదవుతున్నాయని వివరించారు. ఈ కారణంగా విద్యార్థులు, ఉద్యోగార్థులు, సామాజిక వర్గానికి చెందిన ప్రజలు వివిధ ప్రభుత్వ సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మంత్రికి వినతిపత్రం సమర్పించారు.

వారి విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, ఎస్సీ అభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్ (ఐఏఎస్)ను వెంటనే తన కార్యాలయానికి పిలిపించి, గెజిట్‌లలో ఉన్న తప్పులను పరిశీలించి సరిదిద్దేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తులో అన్ని అధికారిక పత్రాల్లో 'నేతకానీ' అనే పేరే స్పష్టంగా నమోదయ్యేలా అవసరమైన జీవో లేదా సవరణలు తీసుకురావాలని సూచించారు.తమ సామాజిక వర్గానికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యపై వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకున్న మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి నేతకానీ (మహర్) సేవా సంఘం నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నేతకానీ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి సోదరి తిరుపతి, జుమ్మిడి విశ్వనాథ్, దుర్గం మల్లేష్, కొతారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలి



**మండల అధ్యక్షుడు కసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఆమనగల్లు పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ చేసి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుపేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి డిసిసి కార్యదర్శి మానయ్యా కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ డైరెక్టర్ శ్రీశైలం మాజీ మండల అధ్యక్షుడు జగన్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మాజీ ఎంపీపీ అనిత విజయ్ కొండల్ రెడ్డి ఖాదర్ సర్పంచ్ ప్రశాంతి రవి ఉప సర్పంచ్ సురేష్ నాయక్ బలరాం ఎంగల్ ప్రసాద్ కృష్ణ నాయక్ పూసల సత్యం శివాజీ మైసయ్య రాజ్య నాయక్ ఒగ్గు మహేష్ ఆనంద నాయక్ బలరాం మంగళపల్లి జగన్ రాజు యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ ఎంఎస్సీ ఫరీద్ మల్లేష్ నాయక్ శ్రీధర్ నాయక్ మహేష్ నాజర్ ఫిరోజ్ శీను నాయక్ బొబ్బిలి గౌస్ సురేష్ అంజత్ పూసల పరమేష్ తోట శీను కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శంకర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా..

**10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన దోకూరి ప్రభాకర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)





తలకొండపల్లి, మండలంలోని గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎదుల శంకర్ అలియాస్ శ్రీకాంత్ ఇటీవల మిడ్జిల్‌లో జరిగిన ముఖ్యమంత్రి బహిరంగ సభలో అస్వస్థతకు గురై కుప్పకూలిన విషయం తెలిసిందే. సంఘటన జరిగిన సమయంలో మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ ఆసుపత్రికి, అనంతరం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేక ఆయన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి శంకర్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్ తల్లి ఎదుల అంజమ్మను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తూ 10 వేల రూపాయలు వ్యక్తి గతంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, నరేందర్, శ్రీధర్ రెడ్డి, ఎన్నం వెంకటేశ్వర రెడ్డి, మట్ట అంజయ్య, మాజీ ఎంపీటీసీ రాములు, చంద్రధన్, మచ్చేందర్, ఎదుల మహేష్, భాస్కర్, గౌస్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలో వ్యక్తి పై కేసు నమోదు

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగదేవపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి కవిత, భర్త ఉపేందర్, వయస్సు సుమారు 40 సంవత్సరాలు, అనారోగ్య కారణంగా మందులు కొనుగోలు చేయడానికి బయటకు వెళ్లగా, అదే గ్రామానికి చెందిన వల్లెపు కనకయ్య తండ్రి నర్సయ్య, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి హమాలీ గ్రామానికి చెందిన వల్లెపు మల్లేశం ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలానికి తీసుకెళ్లి, క్రికెట్ బ్యాట్ గ్రానైట్ రాయితో తీవ్రంగా దాడి చేయగా బాధితురాలి రెండు కాళ్లు విరిగాయి. దాడికి గురైన కొంపెల్లి కవిత వెంటనే జరిగిన విషయాన్ని తన భర్తకు ఫోన్ ద్వారా తెలియజేయగా కుటుంబ సభ్యులు ఆమెను 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి గజ్వేల్‌కు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేయగా, ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతోంది.బాధితురాలి కుమార్తె శావా రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## ఇటిక్యాల లో గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం ప్రారంభం



అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

జగదేవపూర్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీ దుర్గమ్మ పెద్దమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేద పండితులచే మంగళవారం నుండి గురువారం వరకు పెద్దమ్మ తల్లి దుర్గమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఇందులో భాగంగా గణపతి పూజ యాగశాల ప్రవేశం మంటల స్థాపన లు ఇతర కార్యక్రమాలు అదేవిధంగా గురువారం దత్త సంస్కారం ఎంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట అష్ట బలి హోరణం మహా పూర్ణాహుతి చివరి రోజున నైవేద్యం శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాలు శనివారం దుర్గమ్మ తల్లి మరియు పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీన రాజలింగం మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ ఉప సర్పంచ్ నర్సొళ్ల నరేష్ మల్లం కొండపోచమ్మ మజి డైరెక్టర్ జానకిరామ్ మహేష్ ఇటిక్యాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొడారి రమేష్ మెట్టు స్వామి బాల ప్రసాద్ తుమ్మ సత్తయ్య ప్రశాంత్ నెతి చంద్రశేఖర్ కేశవ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పంపులు వెంటనే ప్రారంభించాలి

**రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయొద్దు**
**ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేసి నీటి విడుదల చేపట్టాలి**
**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**
**లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఉద్యమం తప్పదని హెచ్చరిక**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**




వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రైతులు ఆందోళనలో ఉన్న నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నేపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించి సాగునీరు విడుదల చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన బీఆర్ఎస్ నాయకుడు నడిపెల్లి మురళీధర్‌రావుతో కలిసి మాట్లాడారు. కన్నేపల్లి పంప్‌హౌస్ వద్ద లక్ష క్యూసెక్కుల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వం పంపులను ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అక్కడి నుంచి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి వరకు నీటిని తరలిస్తే శ్రీరాంసాగర్, మానేరు సహా పలు ప్రాంతాలకు సాగునీరు అందుతుందని తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నప్పటికీ ప్రాజెక్టును పరిశీలించి నిరసన తెలిపినట్లు చెప్పారు. ప్రాజెక్టుకు మరమ్మతులు చేసే అవకాశం ఉన్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని విమర్శించారు.

తెలంగాణ ఏర్పాటుకు ముందు కరువు, రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉండేవని, కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో సాగునీటి విస్తీర్ణం పెరిగి తెలంగాణ సస్యశ్యామలంగా మారిందని పేర్కొన్నారు. తూర్పు దిశగా ప్రవహించే గోదావరి జలాలను పడమరకు మళ్లించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు.

మేడిగడ్డ బ్యారేజీలో కొన్ని పిల్లర్లకు పగుళ్లు వచ్చినప్పటికీ వాటి మరమ్మతులు చేపట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డతో మాత్రమే పరిమితం కాదని, ఇతర పంప్‌హౌస్‌లు పనిచేసే స్థితిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిన సమయంలో పనులు కొనసాగించిన ప్రభుత్వం, కాళేశ్వరం విషయంలో మాత్రం భిన్న వైఖరి ఎందుకు అవలంబిస్తోందని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం అంశంపై డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, రైతుల సమస్యలను పక్కనబెట్టి రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే కన్నేపల్లి పంప్‌హౌస్‌ను ప్రారంభించి సాగునీరు విడుదల చేయాలని, లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మూల విజయారెడ్డి, బొడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు, అచ్చే వేణు, నూతి తిరుపతి, చింటూ, శ్రావణ్, వకుళ, కిరణ్ జీ, హరికృష్ణ, కొర్రి ఓదెలు, గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ, కనకరాజు, సట్టు శ్రీనివాస్, దండే రవి తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కళ్యాణ మండపం లో ఇందిరమ్మ పథకం లబ్ధిదారులతో సమావేశం

**అగ్నిదారన్యూస్ గోదావరిఖని జూలై8**

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం సద్వినియోగం చేసుకొని నిరుపేదలు స్వంత ఇంటి కల నిజం చేసుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఇందిరమ్మ పథకం లబ్ధిదారులతో బుధవారం ఎన్ టి పి సి కాకతీయ కళ్యాణ మండపం లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్లు , వార్డు అధికారులు సమన్వయంతో పని చేసి ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులు లబ్ధిపొందేలా చూడాలని అన్నారు. స్వంత స్థలం ఉన్న వారు ఆ స్థలానికి సంబంధించి యాజమాన్య ధృవీకరణ పత్రాలు , సేల్ డీడ్ , ఇంటి పన్ను రశీదు సమర్పించినట్లయితే ఎల్ 2 నుండి ఎల్ 1 జాబితాలోకి చేర్చడం జరుగుతుందని,ఎల్ 1 జాబితా లో ఉన్న వారు వెంటనే ఇంటి నిర్మాణం ప్రారంభించాలని అన్నారు. ఎల్ 2 జాబితాలో ఉన్న వారికి ఎంఎల్ ఎ సహకారంతో ప్రభుత్వ స్థలం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని. గతంలో ఇల్లు మంజూరై నిర్మాణం పూర్తి చేసుకోలేని కుటుంబాలకు కూడా మరోసారి సహాయం అందించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. బేస్‌మెంట్ స్థాయి వరకు మాత్రమే నిర్మాణం చేపట్టిన వారికి అక్కడి నుంచి నిర్మాణంపూర్తిచేసుకునేందుకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని. ప్రజాపాలనలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఆన్‌లైన్ విధానంలోనేజరుగుతున్నదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీలుగా విభజించడం జరిగిందని అన్నారు. స్థలం ఉండి ఇందిరమ్మ గృహానికి అర్హులైన వారు ఎల్-1 జాబితాలో ఉంటారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సిఫారసు చేసిన ఎల్-1 దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ లాగిన్ ద్వారా గెజిటెడ్ అధికారులు పరిశీలిస్తారని, అర్హత నిర్ధారణ అనంతరం మున్సిపల్ కమిషనర్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు చేరుతాయని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందిన తర్వాత మంజూరు ఉత్తర్వులుజారీఅవుతాయని, మొత్తం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఇల్లు మంజూరైన 45 రోజులలోపు నిర్మాణం ప్రారంభించకపోతే మంజూరును రద్దు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే రద్దు చేసే ముందు సంబంధిత ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలనుతెలుసుకోవాలని, అనంతరం కూడా నిర్మాణం ప్రారంభించకపోతే ఆ ఇళ్లను రద్దు చేసి ఇతర అర్హులైనవారికికేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బిల్లులు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా విడుదల అవుతున్నాయని, లబ్ధిదారులు నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే దానికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ గతంలో దరఖాస్తు చేసుకోని కుటుంబాలు ప్రజాపాలన కేంద్రాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆ దరఖాస్తులను హైదరాబాద్‌లో 360 డిగ్రీల పరిశీలన అనంతరం అర్హత నిర్ధారించి జిల్లాకు పంపిస్తారని, తర్వాత సాధారణ విధానంలో మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ట్రాన్స్ జెండర్లు సహా వివిధ వర్గాలకు చెందిన సుమారు 500 కుటుంబాలకు ప్రభుత్వం భూ పట్టాలు 270 మంది ఇంకా దరఖాస్తు చేయలేదన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ శ్రీ మాట్లాడుతూ ఎల్-1 జాబితాలోని 449 మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అయితే వారిలో కేవలం 184 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారని అన్నారు. మంజూరైన లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బేస్మెంట్ 600 చదరపు అడుగులు , స్లాబ్ ఏరియా 750 అడుగులకు లకు మించి ఉండకూడదని అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణం చేపడితే కంప్యూటర్ ద్వారా బిల్లులు ఆమోదం పొందవని అన్నారు. మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే ఉండడంతో తిరస్కరణ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు , గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వర్, రామగుండం మండల తహసిల్దార్ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
**ఎల్-1 అర్హులకే గృహాల మంజూరు.**
**ఎల్-2లో భూమి ఉంటే ఎల్-1లోకి అవకాశం**
**ప్రతి సోమవారం బిల్లుల విడుదల.**
**బెస్మెంట్ 600 చదరపు అడుగుల నిబంధన తప్పనిసరి,**
**స్లాబ్ ఏరియా 750 చదరపు ఫీట్ లకు మించరాదు.**
**గుడిసె కుటుంబాలకు తొలి ప్రాధాన్యం.**

**అగ్నిధారన్యూస్ రామగుండం, జూలై-8**





బుధవారం ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన దరఖాస్తులను ప్రభుత్వం కంప్యూటర్ ఆధారిత విధానంలో ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీలుగా విభజించిందన్నారు. ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ గృహానికి అర్హులైన వారు ఎల్-1 జాబితాలో ఉంటారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సిఫారసు చేసిన ఎల్-1 దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ లాగిన్ ద్వారా గెజిటెడ్ అధికారులు పరిశీలిస్తారని, అర్హత నిర్ధారణ అనంతరం మున్సిపల్ కమిషనర్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు చేరుతాయని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మంజూరు ఉత్తర్వులు జారీ అవుతాయని, మొత్తం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎల్-1 జాబితాలోని 449 మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అయితే వారిలో కేవలం 184 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో నిర్మాణాలు వేగంగా కొనసాగుతుండగా, రామగుండం ప్రాంతంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. మంజూరైన లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఇల్లు మంజూరైన 45 రోజులలోపు నిర్మాణం ప్రారంభించకపోతే మంజూరును రద్దు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే రద్దు చేసే ముందు సంబంధిత ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, అనంతరం కూడా నిర్మాణం ప్రారంభించకపోతే ఆ ఇళ్లను రద్దు చేసి ఇతర అర్హులైన వారికి కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బిల్లులు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా విడుదల అవుతున్నాయని, లబ్ధిదారులు నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే దానికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో మంజూరైన సుమారు 500 ఇళ్లలో కేవలం ఏడు మినహా మిగిలిన వారంతా నిర్మాణాలు ప్రారంభించారని, రామగుండం ప్రాంతంలో మాత్రం నిర్మాణ పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు. ఇటీవల ప్రజాప్రతినిధుల ద్వారా అందిన 1,312 మంది లబ్ధిదారుల జాబితాలో విచారణ అనంతరం 607 మంది ఎల్-1 కేటగిరీలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం వారి దరఖాస్తులు గెజిటెడ్ అధికారుల లాగిన్‌లో పరిశీలనలో ఉన్నాయని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. మరో 700 మంది ఎల్-2 కేటగిరీలో ఉన్నారని, వీరికి ప్రస్తుతం ఇంటి స్థలం లేదన్నారు. అయితే ఇంటి స్థలం ఉన్నట్లు సంబంధిత పత్రాలు సమర్పిస్తే వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్హత నిర్ధారించిన అనంతరం ఎల్-1 కేటగిరీకి మార్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఎల్-3 కేటగిరీలో గతంలో ప్రభుత్వ గృహ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఉంటారని తెలిపారు. 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్లు మంజూరై నిర్మాణం పూర్తికాని కుటుంబాలకు ప్రభుత్వం మరోసారి సహాయం అందించాలని నిర్ణయించిందన్నారు. బేస్‌మెంట్ స్థాయి వరకు మాత్రమే నిర్మాణం చేపట్టిన వారికి అక్కడి నుంచి నిర్మాణం పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ గతంలో దరఖాస్తు చేసుకోని కుటుంబాలు మున్సిపాలిటీలోని ప్రజాపాలన కేంద్రాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆ దరఖాస్తులను హైదరాబాద్‌లో 360 డిగ్రీల పరిశీలన అనంతరం అర్హత నిర్ధారించి జిల్లాకు పంపిస్తారని, తర్వాత సాధారణ విధానంలో మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బేస్మెంట్ 600 చదరపు అడుగులకు మించరాదని, స్లాబ్ ఏరియా 750 ఫీట్ లకు మించి కట్టకూడదని,అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణం చేపడితే కంప్యూటర్ ద్వారా బిల్లులు ఆమోదం పొందవని స్పష్టం చేశారు. మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే ఉండడంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజాపాలనలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు తొలి ప్రాధాన్యతనిస్తూ గుడిసెలు లేని సమాజం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ట్రాన్స్‌జెండర్లు సహా వివిధ వర్గాలకు చెందిన సుమారు 500 కుటుంబాలకు ప్రభుత్వం భూ పట్టాలు ఇవ్వగా, వారిలో 27 మంది ఎల్-1 కింద, 190 మంది గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, మరో 270 మంది ఇంకా దరఖాస్తు చేయలేదన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసిల్దార్ రవీందర్ రావు, కార్పొరేటర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలి.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని జూలై8**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రబాబు కాలనీలో నివాసముంటున్న ఎల్లపూల రమణమ్మ (65) తన నివాసంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలాన్నిపరిశీలించారు. స్థానికుల సమాచారంతో మృతురాలి కుమారుడు ఇంటికి వచ్చి చూడగా, రమణమ్మ మంచంపై మృతి చెంది ఉండగా, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చెవికమ్మలు, సుమారు ఐదు తులాల బంగారు గాజులు కనిపించకపోవడంతో అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలం, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, మృతురాలి కుమారుడితో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలనుఅడిగితెలుసుకున్నారు. ఎవరిపైనైనా అనుమానం ఉన్నా, లేదా ఘటనకు సంబంధించిన ఏదైనా కీలక సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకుతెలియజేయాలని సూచించారు. కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి నుంచి కేసు దర్యాప్తు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారించాలని, కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని,ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఎస్‌బీఐ వెన్నచేడు అసిస్టెంట్ మేనేజర్ పి. నరేందర్‌కు ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్‌మహమ్మదాబాద్/గండిడ్:**

జూలై 8 గండీడ్ మండలంలోని వెన్నచేడు ఎస్‌బీఐ శాఖలో విధులు నిర్వహించిన అసిస్టెంట్ మేనేజర్ పి. నరేందర్ బదిలీ సందర్భంగా ఖాతాదారులు ఘనంగా సన్మానించి భావోద్వేగంతో వీడ్కోలు పలికారు. బ్యాంకు మేనేజర్ భాస్కరరావు సమక్షంలో పూలదండలు, శాలువాలతో ఆయనను సత్కరించి, అందించిన సేవలను కొనియాడారు. పి. నరేందర్ తన సేవాకాలంలో గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు, నామినీ వివరాలు లేక నిలిచిపోయిన ఖాతాలు, బ్యాంకు నిబంధనల్లో వచ్చిన మార్పులపై అవగాహన లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖాతాదారుల సమస్యలను ఓర్పుతో పరిష్కరిస్తూ విశేష సేవలు అందించారు. పెండింగ్ కేసులను ఒక్కొక్కటిగా పరిశీలించి, అవసరమైన పత్రాలపై స్పష్టమైన సూచనలు ఇస్తూ ఖాతాదారులకు రావాల్సిన మొత్తాలు అందేలా కృషి చేశారు. ప్రతి ఖాతాదారుడిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను పూర్తిగా విని త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కృషి చేయడం వల్ల స్థానిక ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, గ్రామీణ ప్రాంతాల ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఆయన సేవలతో బ్యాంకుపై ఖాతాదారుల్లో విశ్వాసం మరింత పెరిగిందని పలువురు పేర్కొన్నారు. బదిలీ సందర్భంగా మాట్లాడుతూ, పి. నరేందర్ అందించిన సేవలను తాము ఎప్పటికీ మరువలేమని, ఆయన లాంటి సేవాభావం కలిగిన అధికారి తమ శాఖ నుంచి వెళ్లిపోవడం బాధాకరమని ఖాతాదారులు భావోద్వేగం వ్యక్తం చేశారు. ఆయన భవిష్యత్ ఉద్యోగ జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ భాస్కరరావు, వెంకట్ రాములు గౌడ్, నర్సింలు, శ్రీనివాస్, వజ్రపతి, ఎజాజ్. పాటు పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

# మరుపురాని మహానేత వైఎస్ఆర్



**పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్..**
**వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయం..**
**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద సుల్తానాబాద్ మున్సిపల్ మొదటి వార్డు సుగ్లాంపల్లిలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..

**ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ..**

ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ,ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, ఔటర్ రింగు రోడ్డు, రాజీవ్ రహదారి, ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకొచ్చి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిలో నిలిచిపోయారని అన్నారు. ఇవి కేవలం పథకాలు, అభివృద్ధి పనులు మాత్రమే కాదని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నాలని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆ మహానేతకు ఘన నివాళులు తెలుపుతూ ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నిరంతరం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యష్, కియారా అద్వానీ క్రేజీ రొమాన్స్.. టాక్సిక్ నుంచి 'తబాహి' వీడియో సాంగ్ విడుదల

రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టాక్సిక్' సినిమా నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని మొదటి సింగిల్ 'తబాహి' వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ వీడియోలో యాష్, కియారా అద్వానీల మధ్య ఉన్న హాట్ కెమిస్ట్రీ స్క్రీన్‌పై మ్యాజిక్ క్రియేట్ చేసింది. ప్రతి ఫ్రేమ్‌లోనూ వీరిద్దరి లవ్ అండ్ ఇంటెన్సిటీ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. పాట యావరేజ్‌గా ఉన్నప్పటికీ, విజువల్స్ మాత్రం సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశాయి. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత, అక్షయ్ ఒబెరాయ్, సుదేవ్ నాయర్, అమిత్ తివారీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రవి బస్రూర్, తనిష్క్ బాగ్చీ, ఫహీమ్ అబ్దుల్లా తదితరులు సంగీతం అందిస్తుండగా, ఈ తెలుగు వర్షన్ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై వెంకట్ కె. నారాయణ, యాష్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 2026 ఆగష్టు 26న ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.




## అతడు స్టార్ నటుడు అనుకోలేదు.. మహేష్ బాబు క్రేజ్‌పై కృతి సనన్ కామెంట్స్!



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ ఎలాంటిదో బాలీవుడ్ స్టార్ బ్యూటీ కృతి సనన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన సైకలాజికల్ థ్రిల్లర్ '1: నేనొక్కడినే' (2014) సినిమాతోనే కృతి సనన్ వెండితెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. ఈ డెబ్యూ మూవీ జ్ఞాపకాలను పంచుకుంటూ, సినిమా ఒప్పుకునే సమయానికి తనకు తెలుగు సినిమాలపై గానీ, మహేష్ బాబు రేంజ్ ఏంటో గానీ పెద్దగా అవగాహన లేదని ఆమె చెప్పారు. తాను హిందీ సినిమాలు చూస్తూ పెరగడం వల్ల మొదట్లో మహేష్ బాబుని కలిసినప్పుడు ఒక నార్మల్ సీనియర్ నటుడిలా చాలా క్యాజువల్‌గా కలిశానని, ఆయనకున్న క్రేజ్ ఏంటో తనకు అప్పుడు తెలియదని అన్నారు. కానీ, ఎప్పుడైతే తాను '1: నేనొక్కడినే' షూటింగ్ సెట్స్‌లోకి అడుగుపెట్టానో, ఆ తర్వాత జరిగిన భారీ ఆడియో లాంచ్ ఈవెంట్‌ను కళ్లారా చూశానో... అప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు రేంజ్, ఆయనకున్న స్టార్‌డమ్, అబిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్ ఏంటో తనకు పూర్తిగా అర్థమైందని కృతి సనన్ వివరించారు. నటనలో ఎలాంటి ముందస్తు శిక్షణ లేకపోయినా డైరెక్టర్ సుకుమార్ తనను నమ్మి ఈ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఇచ్చారని, షూటింగ్ లోకేషన్స్ కి వచ్చే జనాల్ని, ముఖ్యంగా థియేటర్లలో జరిగిన ఆడియో ఫంక్షన్‌కు వచ్చిన ఊహించని రద్దీని చూసి తాను షాక్ అయ్యానని ఈ బాలీవుడ్ భామ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2014 జనవరిలో విడుదలైన ఈ సినిమా పరాజయం పాలవ్వగా.. ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న కృతి సనన్, తన కెరీర్ టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో ప్రారంభం కావడం ఎప్పటికీ స్పెషల్ అని సంతోషం వ్యక్తం చేశారు.

## 22 ఏళ్ల తర్వాత నటుడిగా థమన్.. ఆసక్తికరంగా 'హృదయం మురళి' ట్రైలర్

కోలీవుడ్ యంగ్ హీరో అథర్వ మురళి, మలయాళ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'హృదయం మురళి' ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎమోషనల్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక యువకుడి జీవితంలో ఎదురయ్యే వన్-సైడెడ్ లవ్, భావోద్వేగాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. జీవితం ముందుకు సాగుతున్నా కొన్ని జ్ఞాపకాలు, భావాలు ఎప్పటికీ చెరిగిపోవనే పాయింట్ తో ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు మేకర్స్. ఇక ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్, కాయదు లోహార్ కథానాయికలుగా నటిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఎస్ దాదాపు 22 ఏళ్ల తర్వాత మళ్లీ నటుడిగా మెరవబోతుండటం విశేషం. అంతేకాకుండా ఈ సినిమాకు థమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగులో అందిస్తుండగా, జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.




## రూ.100 కోట్ల బడ్జెట్.. రూ.15 కోట్ల కలెక్షన్లు బాక్సాఫీస్ వద్ద కొట్టుమిట్టాడుతున్న 'నాగబంధం'.. వర్కవుట్ కాని 'సనాతన కార్డ్'!



టాలీవుడ్‌లో సనాతన ధర్మం, పురాతన ఆలయాల రహస్యాల నేపథ్యంలో తెరకెక్కిన తాజా సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా కొట్టుమిట్టాడుతోంది. సుమారు రూ. 100 కోట్ల భారీ బడ్జెట్‌తో, విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు అభిషేక్ నామా రూపొందించిన ఈ పాన్-ఇండియా చిత్రం జూలై 3న విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో పూర్తిగా విఫలమైంది. ఇటీవలి కాలంలో భక్తి, సనాతన ధర్మం బ్యాక్‌డ్రాప్‌తో వచ్చిన సినిమాలు ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న సంగతి తెలిసిందే. మేకర్స్ ఎంత సనాతనం కార్డు వాడిన సినిమాలో మ్యాటర్ లేకపోతే ప్రేక్షకుల ఆ వైపు కూడా చూడాట్లేదు. అయితే తాజాగా ఈ సినిమా కూడా అలాగే 'సనాతన కార్డ్'తో రాగా.. బలహీనమైన కథనం, దర్శకత్వ లోపాలు, ఎక్కువ నిడివి కారణంగా థియేటర్లలో అస్సలు వర్కవుట్ కాలేదు. సినిమాపై భారీ బడ్జెట్ పెట్టినప్పటికీ.. థియేటర్లలో మాత్రం ఈ సినిమా వసూళ్లు అత్యంత ఘోరంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2100 స్క్రీన్లలో విడుదలైన ఈ చిత్రం, మొదటి మూడు రోజుల్లో (వీకెండ్) కలిపి ఇండియా నెట్ కలెక్షన్ల పరంగా కేవలం రూ. 9.75 కోట్లు మాత్రమే రాబట్టింది. ఇక గ్రాస్ వసూళ్లు, ఓవర్సీస్ కలెక్షన్లు అన్నీ కలిపినా మొదటి వీకెండ్ ముగిసేసరికి వరల్డ్‌వైడ్ కలెక్షన్లు రూ. 13.70 కోట్ల నుండి రూ. 15 కోట్ల లోపే పరిమితమయ్యాయి. సినిమా రన్‌టైమ్ ఎక్కువ ఉందని దాదాపు 20 నిమిషాలు తగ్గించిన కూడా ఆశించిన స్థాయిలో సినిమా లేకపోవడంతో ప్రేక్షకులు ఈ అడ్వెంచర్ రైడ్‌ను తిరస్కరిస్తున్నారు. జగపతి బాబు, అనసూయ భరద్వాజ్ వంటి భారీ తారాగణం ఉన్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద 'నాగబంధం' గట్టెక్కడం కష్టంగానే కనిపిస్తోంది.





## రవితేజ -- శ్రీ విష్ణు మల్టీస్టారర్‌కు క్రేజీ టైటిల్.. సంక్రాంతి బరిలో నవ్వుల జాతర!

టాలీవుడ్‌లో మరో ఇంట్రెస్టింగ్ మల్టీస్టారర్‌కు రంగం సిద్ధమవుతోంది. మాస్ మహారాజా రవితేజతో పాటు తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీ విష్ణు తొలిసారి ఒకే సినిమాలో నటించనున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి 'వీరాధి వీరులంట' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఈ టైటిల్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా కథ, కామెడీ టోన్‌కు తగ్గట్టుగానే ఈ టైటిల్ ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. వీశీజఖవం ఈ చిత్రానికి హసిత్ గోలి దర్శకత్వం వహించనున్నారు. ఇప్పటికే శ్రీ విష్ణుతో 'రాజా రాజా చోర', 'స్వాగ్' వంటి చిత్రాలను తెరకెక్కించిన హసిత్ గోలి.. ఇప్పుడు రవితేజతో కలిసి మరో వినోదభరితమైన కథను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. దీంతో శ్రీ విష్ణు-హసిత్ గోలి కాంబినేషన్‌లో ఇది హ్యాట్రిక్ మూవీ కానుంది. పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొంద నున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ నిర్మాత దిల్ రాజు, ఆయన సోదరుడు శిరీష్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని సమాచారం. షూటింగ్‌ను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించేలా చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. అలాగే సినిమాను 2027 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో ప్లానింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. రవితేజ ఎనర్జీ, కామెడీ టైమింగ్‌కు.. శ్రీ విష్ణు సహజమైన హాస్యం తోడైతే ఈ సినిమా వినోదానికి కొత్త నిర్వచనం ఇవ్వడం ఖాయమనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొనడం విశేషం. అయితే సినిమా టైటిల్, విడుదల తేదీతో పాటు నటీనటుల పూర్తి వివరాలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అప్పటి వరకు 'వీరాధి వీరులంట' అనే టైటిల్‌తో ఈ క్రేజీ మల్టీస్టారర్ వార్తలు టాలీవుడ్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.


Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com